# HANNA KRUPA

## Christian Devotional Monthly Magazine

సంపుటి : 13 సంచిక : 10/2013

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

క్రమ సంఖ్య : 154

## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| సాక్ష్యములు | ఎ.యం.జి. చిలకలూరిపేట | 4 |
| సాక్ష్యము | గంగిరెడ్డుల జోజన్న | 6 |
| ఉత్తరాలు | సి. హెచ్. కనికరమ్మ,కోలవెన్ను | 7 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 8 |
| గిద్యోనీయులు | శ్రీ కోట సత్యకీర్తి, నెల్లూరు | 10 |
| ఆల్బర్ట్ | లియో టాల్‌స్టాయ్ | 11 |
| పిరమిడ్స్ | ఆసెనతు పుస్తకం నుండి | 14 |
| ఏప్రియల్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ ,ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి డి.మెర్సీ ఇశ్రాయేలు,నెల్లూరు | 18 |
| మతమార్పిడివాస్తవమా? | గుండాబత్తిని, విశాఖ | 20 |
| నా ఏడ్పును- ఆనంద... | యస్.తాయప్పన్ | 22 |
| యేసు ప్రేమను..... | బ్రదర్.కె.రత్నకుమార్,ఒలీవ మినిస్ట్రీస్ | 26 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు

సెల్ : 9866 716 506



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI.Ongole

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Hannakrupa Memorial Church, Bangalore

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.

Rtd.H.M.,Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer

National Council of Churches in India, Kurnool

**Office Incharge : K. Vani Jessi**

# జీవనమంతయు...



మనం ప్రేమించేవాళ్ళు మనకంటే బాగుండాలని, మనకంటే అందంగా ఉండాలని, బలంగా ఉండాలని, మనకంటే అన్నిటిలో ఎక్కువగా వాళ్ళని దేవుడు చూసినప్పుడే మనకు సంతోషం. ఈ భావన మనకు మన లోపల ఉన్న ప్రేమను బయటకు కనపరుస్తుంది. ఇందులో మాటలకు పనిలేదు. కేవలం చేతలలో మనం కనపరచి నపుడే మనకు నిజమైన సంతృప్తి కలుగుతుంది. అసలు మన ప్రేమను చేతలలో చూపిన తర్వాత మనకు హృదయములో తృప్తి కలుగుతుంది.

యేసుని ప్రేమించేవాళ్ళు ఈలోకములో ఆయనను అన్ని విషయాలలో ఎక్కువగా చూస్తారు. మనకు విశ్వాసము ఉంటే ఉండవచ్చునుగాక! కాని ప్రేమతో కూడిన విశ్వాసమే ఫలవంతమవుతుంది. యేసును ప్రేమిస్తే ఆయన బిడ్డలను (యదార్ధమైన వాక్యోపదేశకులను, ఆయన సంఘాన్ని) ప్రేమిస్తాము. ఇది ఆజ్ఞకు బద్ధులమై నెరవేర్చే క్రియ కాదు గాని, హృదయంలో నుండి మన ప్రయత్నము లేకుండా బయటకు ప్రవహించే ప్రేమ. ఈ ప్రక్రియ మన హృదయంలో జరుగుతుందా? లేదా? మనమే గుర్తించగలగాలి.

మనం దేనిని ప్రేమిస్తామో – దానికి హృదయ పూర్వకముగా దాసులమవుతాము. ఆ దాసత్వములో ఉన్నందువలన వచ్చే ఇబ్బంది మనకు కనపడదు. ఆ ఇబ్బందులలో ఎంతో హాయిగా ఉంటుంది.

ఇక్కడ ఈ లోకములో మనకు ఊహ తెలిసిన నాటినుండి రెంటిలో దేనికో ఒకదానికి దాసులమవుతాము. తప్పించుకోలేము. యేసుప్రభువు నిక్కచ్చిగా చెప్పాడు. మీరు దేవునికిని, సిరికిని దాసులుగా ఉండనేరరు. ఇది యేసు ప్రభువు ఇచ్చిన స్టేట్‌మెంట్. దీనికి కామెంటరీ ఏమిలేదు. అందరికి దీనిభావము పూర్తిగా అర్ధమవుతుంది. అర్ధమయ్యే ఉంటుంది. అంటే ఈ లోకములో ప్రతి మనిషి ఈ రెంటిలో ఒకదానికి బానిస అయివుంటాడు. దేవునికిని, సిరికిని కలుపుకొని ఇద్దరికిని బానిసగా ఉండగలము అని కాని, ఉన్నాము అని కాని మనం యేసుతో చెప్పలేము. ఎందుకంటే ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండలేడు.

బెంగుళూరు వారి తెలుగు తర్జుమాలో – ఒక వ్యక్తి ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు. అలా చేస్తే అతడు ఒకణ్ణి ప్రేమించి ఇంకొకరిని ద్వేషిస్తూ ఉంటాడు. లేదా ఒకనికి అత్యంత శ్రద్ధతో సేవచేసి ఇంకొకనిని అశ్రద్ధ చేస్తాడు. మీరు దేవునికిని, డబ్బుకు సేవకునిగా ఉండలేరు.

ఇప్పుడు చెప్పండి – నీవు దేవుని ఆజ్ఞ అయిన దశమభాగమును ప్రేమతో జరిగిస్తున్నావా? లేకపోతే నో కామెంట్!

దేవుని ప్రేమించకపోతే ఎవడును ఆయనతో నడువలేడు. ఆయనతో నడువని త్రోవ ముగింపు ఎలా వున్నా, ఈలోకంలో ఉండగానే పరలోకములో ప్రవేశించము. ఈలోకములో ఉండగానే పరలోకములో జీవించకపోతే ప్రేమ, విశ్వాసాలను బంధించే నిరీక్షణను కలిగియుండ లేము. కనుక ఆయనకు అయిష్టులైన వారికే భూమి మీద సమధానము లేదు. ఇంటిలో సమాధానము లేదు. కారణం – దొంగిలిన సొమ్ము మన ఇంటిలో ఉన్నది. దొంగసొమ్ము ఇంట్లో పెట్టుకొని ఏ మానవుడు సంతోషంగా సమాధానము గా ఉండలేడు.

ఇదేదో చదువుకోవడానికి వ్రాసేది కాదు. ప్రాక్టికల్‌గా నిరూపించబడినది. మన చుట్టుప్రక్కల దశమభాగము విషయములో నిక్కచ్చిగా ఉండేవారిని అడగండి. వారు సమృద్ధిలో ఉన్నారా? వారి రాబడితో సంబంధము లేకుండా వారి వనరులతో సంబంధము లేకుండా ఇంటిలో, ఉద్యోగములో, చదువులో, ఆరోగ్యములో సమృద్ధిగా ఉన్నారా? లేకుంటే దేవునికి దాసులుగా లేరన్నమాట.

ఒక డాక్టరు – ఒకరోగిని దాసుడుగా (పనివానిగా) పెట్టుకోడు. ఒక ధనవంతుడైన దాసుడు కూడా, తన తోటి వారికంటే ధనవంతుడే!

**తరువాయి భాగం 18వ పేజిలో**



**తరువాయి భాగం 7వ పేజిలో**

# సాక్ష్యములు

**సువార్తికుల సాక్ష్యములు** :

**లోకము అశాశ్వతము పరలోకము శాశ్వతమని గ్రహించితిని "ఆయన నాకు బోధించుచు నాతో ఇట్లనెను - నీ హృదయము పట్టుదలతో నా మాటలను పట్టుకొననిమ్ము, నా ఆజ్ఞలను గైకొనినయెడల నీవు బ్రతుకుదువు. జ్ఞానము సంపాదించుకొనుము. బుద్ధి సంపాదించుకొనుము నా నోటిమాటలను మరువకుము. వాటినుండి తొలగిపోకుము" సామెతలు 4:4,5 :**

నా పేరు దాసరి వెంకటేశ్వర్లు. వయస్సు 48 సంవత్సరములు. సూర్యబలిజ కులమునకు చెందినవాడను. నేను చిలకలూరిపేటలో విగ్రహారాధనకు చెందిన హిందూ కుటుంబములో జన్మించినాను. మా తల్లిదండ్రులు పూజలు మరియు విగ్రహారాధన చేసెడివారు. నేను కూడ వారినే అనుసరించి, వారు చేసే ప్రతి విగ్రహారాధనలో పాల్గొనే వాడిని. మరియు నాకు అన్ని రకములైన దురలవాట్లు ఉండేవి. జూదము, త్రాగుడు మరియు చాలా మత్తు పదార్థములకు బానిసనైపోయాను. నేను నమ్ముకున్న నా దేవుళ్ళపై నాకు చాలా నమ్మకము ఉండేది. అందువలననే నేను మూడుసార్లు అయ్యప్పస్వామిని దర్శించడానికి మాల వేసుకొని 41 రోజుల దీక్ష చేసి శబరిమలై వెళ్ళివచ్చాను. నేను ఏదో సత్యమును గూర్చి తెలుసుకుందాము అని అక్కడకు వెళ్ళాను గాని నాకు నిరాశే ఎదురైంది. శాంతి, సమాధానము నేను పొందలేకపోయాను.

తరువాత నా జీవితములో కొన్ని ప్రశ్నలు రేకెత్తాయి. అసలు దేవుడంటే ఎవరు? దేవుని లక్షణాలు ఏమిటి? దేవునికి, మానవునికి సంబంధం ఏమిటి? ఇటువంటి ప్రశ్నలు నన్ను వేధించాయి. ఆ సమయంలో కొంతమంది దైవసేవకులను అడిగాను. వారు నాకు యేసును గూర్చి విపులముగా తెలియజేయగలిగారు. అప్పుడు నాకు క్రైస్తవ విశ్వాసములో కొంచెం నమ్మిక కలిగినది. అప్పటినుండి క్రిస్టియన్ అసెంబ్లీ మందిరమునకు సహోదరులు సుబ్బారావుగారి కుటుంబం ద్వారా నడిపించ బడినాను. ఒకరోజు సువార్తికులు ఎస్.జాన్‌డేవిడ్‌గారు మత్తయి 16:26వ వచనం "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే అతని కేమి ప్రయోజనము" అనే వాక్యము చెప్పుచుండగా నా హృదయము కదిలింపబడింది. ఇంకా ఆయన యేసుక్రీస్తు ప్రభువుని గూర్చి తెలియజేసినప్పుడు యేసు అందరికి దేవుడని, లోకరక్షకుడని గ్రహించాను. వెంటనే నా పాపములు ఒప్పుకున్నాను. యేసుప్రభువుని నా హృదయము లోనికి ఆహ్వానించుకొని రక్షణ పొందాను. వెంటనే 1998 నవంబరు 11వ తారీఖున బాప్తీస్మము తీసుకున్నాను. నేను యేసుప్రభువుని నమ్ముకున్న తరువాత బంధువుల నుండి మరియు నాకు తెలిసిన వారినుండి శ్రమలు ఎదుర్కోవలసి వచ్చింది. మమ్ములను తక్కువ చూపు చూచేవారు. తక్కువ కులమునకు చెందిన మతములోనికి వెళ్ళిపోయారు అని నిందించేవారు. కాని మేము ఆత్మీయముగా అభివృద్ధి చెందడానికి ప్రతినెల మొదటి బుధవారము మా ఇంటిలో ప్రార్థన జరుపుచున్నాము. దీని ద్వారా నా కుటుంబం వారందరు రక్షించబడినారు. "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణ పొందుదురు (అపో.కా. 16:31).

ఇప్పుడు నేను కూల్‌డ్రింక్ బండి వేసుకొని నా కుటుంబమును పోషించుచున్నాను. ఈ సమయంలో నేను సువార్తను చెప్పుచూ, కరపత్రికలు పంచుతూ ఉంటాను. రాబోవు దినాలలో నేను, నా కుటుంబం మంచి విశ్వాసులుగా ఉండి సాక్ష్యము చెప్పుచూ సువార్తను ప్రకటించాలని మా కోరిక. మా కొరకు ప్రార్థించమనవి.

అడ్రస్ : దాసరి వెంకటేశ్వర్లు,
సుబ్బయ్యతోట, దర్గాప్రక్కన,
చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.

## ఆధ్యాత్మిక ఆనందం ఆశ్చర్యకరుడైన యేసుతో

**"ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ ననుభవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" 1పేతురు 4:16.**

నా పేరు దాసరి రాజ్యం. వయస్సు నలభై ఒక్క సంవత్సరములు. నేను హైందవ కుటుంబములో తెనాలిలో జన్మించినాను. నాకు హిందూ వివాహమే జరిగినది. మొదటిలో మా తల్లిదండ్రులతో పాటు నేను కూడా విగ్రహారాధన చేసేదానను. అయితే అప్పట్లో నాకు శాంతి సమాధానం ఉండేదికాదు. నా భర్త శబరిమలై వెళ్ళడానికి మాల వేసుకున్నప్పుడు ఇంట్లో పూజలు చేసేదానను. నా భర్త శబరిమలై వెళ్ళి వచ్చిన తర్వాత అందులో సత్యము లేదని గ్రహించాను.

అప్పటినుండి నా భర్త నిజమైన దేవుడు - యేసుక్రీస్తు ప్రభువు అని తెలుసుకొని అంగీకరించి ప్రతినెల మొదటి బుధవారం మా ఇంట్లో ప్రార్థన జరిపించేవారు. తరువాత ప్రతిరోజు నన్ను కొన్ని ప్రశ్నలు వేధిస్తూ ఉండేవి. దేవుడు ఒక్కడా? లేక చాలామందా? దేవుడు పెండ్లి చేసుకుంటాడా? పెండ్లి చేసుకుంటే ఎంతమంది భార్యలు ఉంటారు? నేను నమ్ముకున్న దేవుళ్ళలో ఇవన్ని ఉన్నాయి. కాబట్టి వీళ్ళు దేవుళ్ళు అవుతారా? అనే ప్రశ్నలు వచ్చినపుడు నేను చాలా కలత చెందాను.

ఆ సమయంలో అన్నామణి అనే సహోదరి నన్ను దర్శించి వీటన్నిటి గురించి వివరించి యేసుక్రీస్తు ప్రభువుని గూర్చి తెలియజేసినది. ఆయన పాపము లేనివాడని, మానవుని పాపమును తీసివేయుడానికి సిలువలో మరణించాడని ఆయనే లోకరక్షకుడు, అందరికి ప్రభువు అని తెలియజేసినది.

అప్పుడు నేను నా పాపము ఒప్పుకొని యేసుక్రీస్తు ప్రభువుని స్వంత రక్షకునిగా అంగీకరించి 1999 నవంబరు 14వ తారీఖున బాప్తీస్మము తీసుకున్నాను. అప్పటినుండి చిలకలూరిపేట క్రిస్టియన్ అసెంబ్లీ సహవాసములో పాలుపంపులు పొందుచున్నాను. నేను ఏదో స్వలాభాపేక్ష కొరకు లేక ఏదో భౌతికమైన అవసరాల నిమిత్తం యేసుప్రభువుని నమ్ముకోలేదు కాని నా పాప క్షమాపణ నిమిత్తమే విశ్వాసముంచాను.

యేసుప్రభువును నమ్ముకున్న తరువాత మా తల్లిదండ్రులు మా ఇంటికి రావద్దు అని నాతో మాట్లాడడం మానివేసినారు. బొట్టు తీసివేయడానికి కూడా వాళ్ళు ఇష్టపడలేదు. బంధువులు కూడా మమ్ములను వదిలి వేసినారు. అయినప్పటికీ నేను దేవునియందు నిలకడగా ఉన్నాను.

'మీరు దేవుని నమ్ముకున్నా గాని మీ అబ్బాయికి ఫిట్స్ వ్యాధి పోలేదు కదా!' అంటారు. మీ పెద్దమ్మాయికి పిల్లలు పుట్టి చనిపోయారు కదా అంటారు. ఇటువంటి నిందలు, శ్రమలు మేము ఎదుర్కొంటున్నాము.

మా ఇంటి దగ్గర ప్రార్థన జరుగుట వలన రెండు కుటుంబముల వారు రక్షించబడినారు. ఇంకా కొంతమంది విగ్రహారాధన విడిచిపెట్టి రహస్యముగా ప్రార్థన చేసుకుంటున్నారు. కొన్ని సమయములలో నేను బయటకు సువార్తకు వెళుతుంటాను.

భవిష్యత్తులో నేను ఒకమంచి విశ్వాసిగా ఉంటూ అన్ని సమయాలలో సాక్షిగా ఉండి నాకు దేవుడు అనుగ్రహించిన పాపక్షమాపణ, శాంతి, సమాధానము ఇతరులకు అందించాలని నా ఆకాంక్ష. కావున నా కొరకు నేను చేసే పరిచర్య కొరకు ప్రార్థించాలని కోరుకుంటున్నాను.

ప్రసంగములు
పత్రికలో
ప్రచురణ కొరకు
పంపవద్దు

# గంగిరెద్దుల జోజన్న

కృష్ణాజిల్లా గన్నవరం మండలం వెంపల్లి గ్రామములో జీవించిన పొంకి ఎంకన్న మా తాత. వారికి ఆరుగురు మగపిల్లలు. మా నాన్న పేరు వీరభద్ర రావు, పూజగొల్లలం. ఊరిపై వదలిన ఆంబోతులను కాని మాకు దాతలు ఇచ్చిన ఆవులను ఎద్దులను మచ్చిక చేసి వాటికి విద్య నేర్పి గంగిరెద్దులుగా మార్చి జీవిస్తుంటాము. అందువలన నాకు పది సంవత్సరాల వయస్సులోనే సన్నాయి, డోలు, గడ్డిబూర మొదలగు వాయిద్యాలతో పాటు మాట నేర్పరితనము వినయము నేర్పిస్తారు. నేటి రోజులలో సినిమాల సంగీత ప్రభావము ప్రజలలో ఉండినా, సిసలైన శాస్త్రీయ సంగీతము బాణి మా వృత్తిలోనే నిలచివున్నాయి. అందువలన ఎటువంటి పోట్లగిత్తలయినా మా దగ్గరకు వచ్చినపుడు సాధువులవుతాయి. అతి ప్రియమైన ఆహారం పిండి పెట్టి, ముక్కుతాడు వేస్తాము. రాములవారిని, ఆంజనేయుల వారిని పూజిస్తాము.

మా తల్లిదండ్రులకు మేము ఏడుగురు సంతానము నేను అయిదవ వాడిని. నా పేరు జోజన్న. నాకు పదిహేనవ ఏటనే విజయవాడ గుణదల వాస్తవ్యులు ఆవల వెంకన్న గారి పెద్దకుమార్తె కుమారితో వివాహం జరిగింది. నలుగురు పిల్లలు కలిగారు. ఇద్దరు మగపిల్లలు ఇద్దరు ఆడపిల్లలు.

గంగాలమ్మ జాతరలో గంగిరెద్దుల ప్రదర్శన ప్రారంభమయి సంక్రాంతి పండుగ ముగింపు అయిన తర్వాత జూన్‌లో ఇండ్లకు తిరిగి వస్తాము. మేము మొత్తం మూడువందల కుటుంబాలు నివశిస్తున్నాము. పూర్వం విజయవాడ గుణదలలో మేము నివశించినందున ఈ ప్రాంతమును గంగిరెద్దుల దిబ్బ అని పిలుస్తున్నారు. ఆవిధముగా ఊర్లు తిరగటం కుటుంబమునకు దూరముగా ఉండినందున ఎక్కువగా త్రాగటం అలవాటయింది. డబ్బులు దండిగా ఉన్నప్పుడు త్రాగి రోడ్ల మీద పడిపోయేవాడిని. మతి స్థిమితం లేకుండినది.

విగ్రహారాధన చేసేవాడిని. దుర్గమ్మ గుడికి వెళ్ళేవాడిని. చాలా దీక్షగా ఉపవాసం చేస్తూ కూడా ఇంట్లో భార్యబిడ్డలను వేధించేవాడిని. విగ్రహారాధన చాలా భక్తితో ఉపవాసం ఉండి చేసేవాడిని. అలా చేస్తుండగా ఒకరోజు మా దగ్గరలో ఉన్న మేరీమాత గుడి వద్ద ఉన్న రోడ్డు మీద వెళుతుండగా అక్కడ నా భార్య యేసుప్రభు ఫోటో తీసుకు వచ్చింది. అయితే అది తీసుకువచ్చి నేను ఆరాధించే విగ్రహాల ఫోటోల మధ్యలో ఆ ఫోటో కూడా పెట్టింది. అయితే ఒకరోజు ఉపవాసం ఉండి నా దేవతలకు పూజ చేద్దామని గదిలోకి వెళ్ళాను. ఎప్పుడు నా దేవతలకు పూజచేసేటప్పు డెల్లా అమ్మవారు నా మీదకు వచ్చేది. అయితే ఆ రోజు గదంతా చీకటి కమ్మింది. అంత అయోమయంగా ఉంది. ఆ రోజు నేను చాలా ఆశ్చర్యపోయాను. కొద్ది క్షణముల తరువాత నేను ఎప్పుడూ చూడలేనంత వెలుగును చూడగలిగాను. మళ్ళీ కొద్ది క్షణముల తరువాత నేను స్వరం ద్వారా 'నా కుమారుడా!' అని అనడం మూడుసార్లు విన్నాను. వినిన తరువాత అప్పుడు 'అయ్యా! నీవు ఏ దేవుడవయ్యా?' అని అడిగాను. అప్పుడు ఒక స్వరం ద్వారా నేను నజరేయుడైన యేసును అన్న స్వరం నేను విన్నాను. ఆ స్వరం వినగానే నాలో చాల భయం కలిగింది. ఆ రోజు నుండి ఆ దేవుడు ఎవరో తెలుసుకోవాలని ఆశ కలిగింది. మెల్లమెల్లగా ఆ దేవుడు ఎవరో పూర్తిగా తెలుసుకున్నాను. ఆ తర్వాత మాకు తెలియక మేరీ మాత చర్చికి వెళ్ళేవాళ్ళం. అలాగు వెళుతూ ఉండగా కొన్నిరోజులు గడిచిన తరువాత ఒక ఇడ్లీ అమ్మే పద్మ సాలీల అమ్మాయి రూతు మా వీధికి వచ్చింది. తను యేసుప్రభువును ఎరిగిన బిడ్డని ఆమె పాడిన పాట ద్వారా మేము తెలుసుకున్నాము. ఆమె ద్వారా మందిరమునకు వెళ్ళడం ప్రారంభించాము. ఆ తర్వాత ఒక విశ్వాసిగా చర్చికి వెళ్ళేవాడిని.

అలా విశ్వాసిగా మూడు సంవత్సరములు వెళ్ళాను. ఆ తర్వాత దేవునియొక్క పిలుపు వచ్చి నేను దేవుని యొక్క సేవ చేయాలని స్వరం వినిపించింది. ఆ తరువాత దేవునితో – నేను ఎలా సేవచెయ్యాలయ్య నేను అక్షరం ముక్క కూడా రానివాడనే అని దేవునికి చెప్పాడు. ఆ విషయం నేను వెళ్ళి స్థానిక పాస్టరుకు తెలియచెప్పాను. అప్పుడు అతను ఎగతాళి చేశాడు. అయినప్పటికి సేవ చేయడానికి పూనుకున్నాను. అయితే మా వాళ్ళు కూడా దేవుని నమ్ముకున్నానని ఎగతాళి చేశారు. ఎగతాళి చేయడమే

కాక ఊరిలో నుండి వెలివేశారు. అయినప్పటికి నేను నమ్మిన నా జీవము గలిగిన దేవుడు నాకు తోడుగా ఉన్నాడు.

ఈ లోకం వెలివేసినా అన్నదమ్ములు వెలివేసినా నేను మాత్రం దేవుని సేవ ప్రారంభించాను. గంగిరెద్దుల దిబ్బలోనే సంఘాన్ని కట్టాను. దేవుని సేవ చేస్తూ ఉండగా అనేక ఇరుకు ఇబ్బందులుపడ్డాను. కట్టుకున్న ఇల్లు కూడా అప్పుగా తీసుకున్నారు. అయినప్పటికి దేవునిలోనే విశ్వాసంతో ఉన్నాను. అద్దెకుంటూ సేవచేశాను. అలాగు చేస్తూ ఉండగా దేవుడు మెల్లమెల్లగా నా అప్పులు తీర్చాడు. అలాగు ఉంటుండగా నా సాక్ష్యం చెప్పాలని అనేకమంది ఊరు ఊరు తీసుకువెళ్ళారు. తరువాత తరువాత ఇంకా దేవుడు నన్ను విస్తారంగా ఊరూరు తీసుకువెళ్ళి నా సాక్ష్యం ద్వారా అనేకమందిని బలపరచడానికి సహాయం చేశాడు. దేవుని కృపను బట్టి గుణదల గంగిరెద్దుల దిబ్బలో ఒక చర్చి నిర్మించాము. అక్కడ ప్రస్తుతం మా గంగిరెద్దుల కులము నుండి ఎనభై కుటుంబాలు మారారు. 2001 అగిరిపల్లి దగ్గర కృష్ణాతీరంలో మా గంగిరెద్దువాళ్ళ మధ్య సేవ ప్రారంభించాము. అక్కడ కూడా అనేకమంది మారేటట్లు ప్రార్థించగలరని మనవిచేస్తున్నాను. ఇక సేవలో ఎక్కువగా ముందుకు సాగటానికి ప్రార్థించండి. నా పెద్దకుమారుడు ఇస్సాకు, నా భార్య నా సేవలో సహకరిస్తుంటారు.

---

**ఉత్తరాలు**

గౌరవనీయులైన సామ్యేల్ రాజేంద్ర అయ్యగార్కి, సృష్టిపిత నామములో వందనములు. సి.హెచ్. కనికరమ్మను వ్రాస్తున్నాను. అయ్యా! తమరియొద్ద ఒక అంశము నుంచి సందేహం తీర్చుకోవాలని వ్రాస్తున్నాను. ఫిబ్రవరి 13వ తారీఖు హన్నాకృప యందలి 19వ పేజీలోని లియో టాల్‌స్టాయ్ గారి వ్యాసరచన ఉన్నది. వారి జననము, తల్లిదండ్రులు, వారి ఉద్యోగాలు, వారి మరణము. టాల్‌స్టాయ్ బంధువుల యొద్ద పెరుగుట. 1844లో ఖజానా యూనివర్సిటిలో లా మరియు ఓరియంటల్ భాషలు చదివాడు. కాని చదువుపై ధ్యాస లేదు. సెయింట్ పీటర్ బర్గులో సొమ్మునంతా జూదములో పెట్టి అప్పులలోబడి 1851లో అన్నను కలిసి కాకాసన్‌కు వచ్చి సైన్యంలో చేరినాడు. ఈ సమయంలో వ్రాయడం మొదలుపెట్టాడు. సమాజంలో హింసను, ఉరి తీయుటను, ప్రభుత్వం యొక్క తప్పు దారిని ఖండించాలని మహనీయులు వ్రాసిన నవలలు చదివి ప్రభావితుడైనాడు. చదివే సమయములోనే పోలినాలో బానిసపిల్లలకు పాఠశాలలు నిర్మించాడు. 1862 సెప్టెంబరు 23న సోఫియా అనే దినాబ్రెహన్‌ను పెండ్లి చేసుకున్నాడు. చాలా రచనలు వ్రాసిన గొప్ప రచయిత. రష్యాలో టాల్‌స్టాయ్ తన 82వ సంవత్సరం 1910లో మరణించాడు. గాంధీగారితో పరిచయం, ఆఫ్రికాలో తన ఆశ్రమమునకు టాల్‌స్టాయ్ కాలనీపేరు, ఆయన సమాధికి రైతులు కూలీలు వేలలో ...

టాల్‌స్టాయ్‌ని గూర్చి ఎందుకు వ్రాస్తున్నానంటే సాక్షి పేపర్‌లో కన్ఫెషన్ లియోటాల్‌స్టాయ్, రచయితలంతా అంతే నాతో సహా – అని వ్రాసినారు. సాక్షి పేపరు 4వ పేజీలో ఆయన ఫోటో కూడా ఉన్నది. వికృతాకారంలో కూడా ఒక ఫోటో ఉంది. హన్నాకృపలోని టాల్‌స్టాయ్, ఈ సాక్షిపేపర్‌లోని టాల్‌స్టాయ్ ఒకరేనా? అని మీ యొద్ద సందేహాన్ని నివృత్తికై వ్రాసినాను. పేపర్‌ని రెండుసార్లు, హన్నాకృపను మూడుసార్లు చదివినాను. సాక్షి పేపర్ మీరును సంపాదించి చూడండి. శ్రమ కల్గించినందుకు క్షమించండి. మీ విధేయురాలు సిహెచ్. కనికరమ్మ, కోలవెన్ను.

**జవాబు :** ప్రియమైన చోరగుడి కనికరమ్మ గారికి హన్నాకృప – సామ్యేలు రాజేంద్ర నమస్కారములతో.

మీ లెటరు అందినది. మీ వలన సాక్షి పత్రిక సంపాదించి 'కన్ఫెషన్' లియో టాల్‌స్టాయ్ గారిది చదివాను. సాక్షిలోని టాల్‌స్టాయ్‌గారు హన్నాకృపలోని టాల్‌స్టాయ్‌గారు ఒక్కరే.

కాకపోతే – లియోటాల్‌స్టాయ్ యొక్క వ్యక్తిత్వాన్ని అర్థంచేసుకోవడానికి మన గాంధీ మహాత్ముని వంటి మనఃప్రవృత్తి గలవారే కావాలి. ఆ మహనీయుడ్ని గాంధీగారు అర్థం చేసుకున్నారు. కాబట్టి గాంధీగారు టాల్‌స్టాయ్‌ని గౌరవించి తన ఆశ్రమంలో ఒకదానికి టాల్‌స్టాయ్ పేరుపెట్టారు.

లియోటాల్‌స్టాయ్‌ని అర్థం చేసుకోలేనివారు చిన్న మనస్తత్వము గలవారు. టాల్‌స్టాయ్‌గారిని వికృతంగా చూపించే ఫోటోని (అదే ఎవరో వేసినది) ప్రచురించారు. అటువంటి ఫోటోని (వికృతంగా) ప్రచురించుట ద్వారా వారి స్థితిని వారే ప్రచురించుకున్నారు. దేవుడు న్యాయాధిపతి.

# యోగ్యురాలు



(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)

రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.

### 11. అనుభవజ్ఞుల సాక్ష్యములు :

1967 మే నెల "క్రీస్తు విజయము" అను మాసపత్రికలో 8,9,10,11 పేజీలలో ఎడిటర్‌చే ప్రచురించ బడినది.

"పరలోకము యొక్క మహిమకరమైన తారా మండలంలో మరియొక నక్షత్రం" అనే శీర్షికలోని ముఖ్యాంశాలు.

సంతోషమ్మగారు అధైర్యపడే రకమైన మనిషికాదు. ఆమె ప్రార్ధనలో పోరాడే శూరురాలై యుండి దేవుని కోర్టులో తన వ్యాజ్యమును ఎట్లు నడిపించవలయునో ఎరిగియుండిన స్త్రీ.

దగ్గుబాడు సభలకు దానియేలు అయ్యగారు రానన్నపుడు యేసుప్రభువు యెదుట తన వ్యాజ్యమును గెల్చిన కనాను స్త్రీని దయచేసి జ్ఞాపకముంచుకొనుమని ధైర్యముగా చెప్పిన స్త్రీ.

ఈ చుట్టుప్రక్కల గ్రామములను ప్రభువు మన సేవకు ఇచ్చెనని ప్రభువు నాతో చెప్పాడని సంతోషమ్మగారు నాతో చెప్పినపుడు ఆమె మాటలు నేనంతగా పాటించలేదని ఒప్పుకొనుచున్నాను. వేగముగా పరుగెత్తుచున్న ఆమె విశ్వాసంతో తూగుట నాకు కష్టముగా నుండెను.

ఆమె ప్రార్ధన చేసిన ప్రతి గ్రామములోను ఇప్పుడు ప్రభువు తన సాక్ష్యులను లేపుచున్నాడు. ఆమె ప్రారంభంలో దేవుని వాక్యం తీసుకొని వెళ్ళిన ప్రతి స్థలమును ఆత్మలు రక్షణ పొందు కేంద్రములుగా మారుచున్నవి.

ఆమె ఎంతో ఎక్కువ ప్రార్ధన చేసినది. రాత్రులందు ఎంతో ప్రార్ధనలో సమయం గడుపుతూ పరలోకము యొక్క గవునులను పట్టుదలతో నిండిన తన ప్రార్ధనతో నింపవలెనని ఆమె నమ్మెను.

ఆమె అన్ని విషయములలో జయశీలురాలైనట్లు కనబడెను. తాను పరలోకమునకు వెళ్ళబోవుచున్నట్లు 1966 డిసెంబర్ 31ననే ముందుగా చెప్పెను. తాను జబ్బుపడి, కోలుకొంటున్నట్లు కనబడగా వచ్చిన వారందరు తిరిగి వెళ్ళుచుండగా వారందరితో మీరు నన్ను సమాధిచేసి ఎందుకు వెళ్ళకూడదు? అని అన్నది. ముందుగా వెళ్ళి ప్రసంగము చేయి అని తన భర్తకు చెప్పెను. తనకు దేవుడిచ్చిన వాక్యమునకు నమ్మకస్థురాలై యుండి, ప్రభువును కలుసుకొనెను.

అగ్ని రథములు ఆకాశము నుండి దిగివచ్చినపుడు మన సహవాసము తన యొక్క అతి శ్రేష్టమైన ప్రార్ధన శూరులలో ఒకరిని 1967వ సంవత్సరం యొక్క మొదటి దినమున పరలోకమునకు అప్పగించెను.

ఆయా గ్రామాలలో తిరిగి తెలుసుకున్న విషయాలు :

సంతోషమ్మగారు పాపంలో జీవించే యువతీ యువకులను చూచి కన్నీటితో రాత్రింబగళ్ళు వారు రక్షింప బడాలని ప్రార్ధించేవారు. పలుమార్లు అట్టి వారిని దర్శించి, ప్రభువు నీతో మాట్లాడుతాడు. నీవు వినకపోతే నరకానికి పోతావు అని హెచ్చరించగా వారు ప్రార్ధించుట ప్రారంభించే వారు, ప్రార్ధించుచుండగా పరిశుద్ధాత్ముడు వారిని పట్టుకొనేవాడు. రక్షించబడేవారు.

సంతోషమ్మగారి సహవాసము ప్రభువుతోనే యున్నది, అని విన్నపుడు అమితానందము కలిగెను. మోమోటము లేకుండ హెచ్చరించును, రాత్రి అంతయు ప్రార్ధించును, ఈమె ఉత్తమ భక్తురాలు.

### 12. రచయిత్రి అభిప్రాయము :

మిక్కిలి బలహీన ఘటమని ఎంచబడు స్త్రీ యందు ఎంతటి బలమునైననూ నిరూపించగల మన దేవునికి స్తోత్రములు చెల్లించుదాము. మిగిలిన స్త్రీల వంటి సహజ గుణములు కల్గియుండిననూ, దైవగుణ సమ్మేళనముల వలన దృఢ చిత్తతను సంపాదించుకున్న స్త్రీ సంతోషమ్మగారు. దేవునిసన్నిధి యందు సమయమును గడుపుట ద్వారా పరిశుద్ధాత్మ శక్తిని పొందుకొని ఆసక్తి వలన జయ జీవితమును జీవించుట నేర్చుకొన్నందున, ఆమె అజేయగానే మిగిలినది. అందరిని తన దేవుని వైపుకు మళ్ళించగలిగినది. విన్నూత్న సంచలనాన్ని ఒక్క స్త్రీగా నిరూపించగలిగినది. జన్మతః తక్కువ స్థాయి కుటుంబములో ఉద్భవించిననూ తన ప్రయత్నము వలన మెరుగుదిద్దబడిన ముత్యమువలె విలసిల్లిన తల్లి సంతోషమ్మ.

జన్మ వలన సంక్రమించు లాలిత్యము, లావణ్యము ఇత్యాది గుణములతో నిద్రణువులైన అనేక గుణములను పురుషులలో రేకెత్తించే సామర్థ్యము గల యోగ్యురాలుగానే కాకుండా ఈ లోకపు మత్తులో చిత్తయిన అనేక స్త్రీ, పురుషులలో నిగూఢమై దాగియున్న దైవగుణములను ఊది, పైనున్న పొరగప్పిన బూడిద విదిల్చి, లోనున్న అంతరంగ స్వభావాన్ని పరిశుద్ధాత్మ శక్తితో రగులుకొల్పజేయు సామర్థ్యము గల స్త్రీ ఈమె. అందువలననే ఆమె చేపట్టిన దేవుని పరిచర్యలో ఎందరో అభాగ్యులు ప్రభువు మార్గమునకు రాగలిగారు. కొందరు ఈనాటికి ప్రభువు పేర ఆమె వలన సువార్తికులై బ్రతుకుచున్నారు. ఈ లక్షణాలు గల సాధ్వీమ తల్లులు ఎందరో లెగవాలని, ఈమె ప్రార్థించేది.

పరిశుద్ధతకు మారుపేరుగా నిలిచిన ఈ తల్లి జీవితమందు ఎన్నో మృదువైన గుణాలు కనబడును. శారీరక శుద్ధినే ప్రాతిపదికగా తీసుకొని హృదయశుద్ధి ద్వారా దేవునికి సమీప జీవితం జీవించుట వలన కలుగు శ్రేష్టత ఈమె గుర్తించ గలిగింది. అనేకులకది ఆమె నేర్పించినది. ఆమె అడుగుజాడల నడచిన అనేకులు అబలలు ఈనాటికినీ జీవించి దేవుని తాకుడు అనుభవించి సబలలుగా నిలచి యున్నారు.

సమాజంతో స్పష్టమైన ఉజ్జీవం రావాలని తధేక దృష్టితో ప్రార్థించేది. రాత్రనక, పగలనక ప్రార్థించి, ఆశక్తితోనే గొప్ప ఉజ్జీవం రావడానికి కారకురాలైంది. దేవుని యొక్క శక్తి కొరకు ప్రార్థించి దేవునితో మాట్లాడగల విశేష అనుభవాన్ని సంపాదించుకున్నది. అది ఆమెను మిగిలిన స్త్రీ లోకం నుండి వేరుచేయు ప్రత్యేక లక్షణమై యున్నది.

అపోస్తలుడైన పౌలుగారు 1తిమోతి 5:14వ వచనంలో "స్త్రీలు పెండ్లి చేసుకొని, గృహ పరిపాలన జరిగించుచు, నిందించుటకు అపవాదికి అవకాశమివ్వకుండ వలెను" అని వ్రాసెను. గృహపరిపాలన చక్కగా జరిగిస్తూ, పాఠశాల వృత్తియందు నైపుణ్యము గలిగినదై యుండెను. కుటుంబ విషయములలోగాని, మరే విషయములోను ఎన్నడు సాతానుకు అవకాశమివ్వకుండ జీవించగల్గెను. సాతానును తన ఇంటిలో ప్రవేశించకుండ ప్రార్థనతో పోరాడి గెల్చిన ధీరురాలు అనవచ్చును. "పిశాచి కడిమి పడగొట్టెను. తన వశాన నను నిలువబెట్టెను" అని పాడిన భక్తవర్యుని మాటలు ఈమె బ్రతుకున నిత్యసత్యాలు. దేవుని పక్షమందుండి అనేకుల కొరకై ఈ లోకమందుండగనే ప్రార్థించినది. ఇప్పుడు ప్రభువు చెంతనే కూర్చుండి, విజ్ఞాపనలు చేయుచున్నది.

దైవజనులు బి. దేవసహాయంగారు ఈ మధ్య ప్రార్థించుచుండగా ఆయనకు ప్రభువు ఇలా చెప్పెనట – "సంతోషమ్మ గారి ప్రార్థనలు ఇప్పుడు మొలకెత్తుచున్నవి" అని ఈ మొలకలు పెరిగి మహావృక్షాలు కాగలవు. ఆమె పరిచర్య స్థిరరూపము దాల్చగలదు. కఠినమైన ఉపవాసములతో ఎక్కువసార్లు ప్రార్థించు అలవాట్లు కలిగియుండెడిది. విశ్వాసపు నడకలో ముందుకు సాగుచుండెడిది.

పరిశుద్ధ గ్రంథమందలి న్యాయాధిపతులు 4:4 నుండి 21 చూచినచో – లప్పీదోతు భార్య దెబోరాకు సహాయపడుటలో హెబెరు భార్యయైన యాయేలు శత్రువైన సిసెరాను గుడారపు మేకుతో కణతలలోనికి దిగునట్లు పొడిచి చంపెను అని యున్నట్లుగానే దైవసేవకురాలు సంతోషమ్మ గారు కూడ శత్రువైన సాతాను తలను చితుకగొట్టుటకు ప్రార్థనయను చీలను ఉపయోగించి జయించినది. యాయేలు ఒక సామాన్యమైన స్త్రీయై యుండినప్పటికిని, పరిశుద్ధ గ్రంథములో న్యాయాధిపతులు 5:6లో "యాయేలు దినములలో" అనియున్న రీతిగనే సంతోషమ్మగారి దినములలో ఇలా ఉన్నది అని చెప్పుకొను సామెత ఆ ప్రాంతమంతయు ఈనాటికి వ్యాపించియున్నది. సంతోషమ్మ దినములలో ఇట్టి ప్రార్థనా సమయాలు, దేవుని శక్తి ఉండెడిది. ఈనాడు అది లేదు అనునటువంటి పరిస్థితులు ఎన్నియో ఈనాడున్నవి. సామాన్య లోకస్థులలో సహితము – అవి సంతోషమ్మగారి దినములు అని అనునట్లు ప్రభావితం చూపే జీవితాన్ని ఆమె జీవించెను.

మిత్రమా! మరి మీ పరిస్థితులెలాగున్నవి? ఇట్టి సంచలనాత్మక సజీవ సాక్ష్యాన్ని చదివిన తర్వాత నీకును ఇట్టి అనుభూతి కావాలి అనే అపేక్ష కలుగుచున్నది కదా! నీకును దేవుడిట్టి జీవితం ప్రసాదించగలడు. తగిన విధేయతతో తగ్గించుకొని ప్రార్థించుము. ఈ దేవుడు నిన్ను దీవించగలడు. సంతోషమ్మ మార్గాన నడువుము. అనేకులగు వారికి దీవెనల నివ్వగలవు. ప్రార్థించుము.

# గిద్యోనీయులు



శ్రీ కోటా సత్యకీర్తి, నెల్లూరు

**ఆత్మహత్య నుండి రక్షించబడినాను :**

కుడలూరు అనే చిన్న పట్టణంలో మురుగన్ అనే వ్యక్తి రొట్టెలు చేసి జీవించేవాడు. అతను చాలా సంవత్సరాలుగా "పీనట్ కేకులు" తయారుచేసి అమ్ముతుండేవాడు. తన వ్యాపారాన్ని వృద్ధిచేసి విస్తరింప చేయడానికి కావలసిన వస్తువులు, పనివారిని సంపాదించుకోవడానికి తగిన పెట్టుబడి ద్రవ్యము కొరకు బేంకి వారిదగ్గర అప్పు కొరకు వెళ్ళాడు. అయితే అతని బాకీ కొరకు పూటబడే వ్యక్తి లేనందున అతనికి బేంకిలో అప్పు దొరకలేదు. అతను పూర్తిగా హృదయవేదన చెందిన స్థితిలో ఎక్కువ వడ్డీ కట్టటానికైనా సిద్ధపడి, వడ్డీ వ్యాపారస్తుల దగ్గర ఎక్కడ దొరికితే అక్కడ అప్పు చేశాడు. అయితే తొందరలోనే అతని వ్యాపారం క్షీణించసాగింది. తన దగ్గర సరుకు వేయించు కొనిన వ్యాపారస్తులు సరైన సమయములో సొమ్ము చెల్లించనందున అతను చెల్లించవలసిన వాయిదాలకు సొమ్ము చెల్లించలేకపోయేవాడు. అలా వాయిదాలు చెల్లించటంలో ఆలస్యం అయినందున వడ్డీ పెరుగుతూ వచ్చింది. వడ్డీ వ్యాపారస్తుల గుమస్తాలు తన ఇంటి చుట్టూ తిరుగనారంభించారు.

కొంతకాలం వారికి కనబడకుండా దాక్కొన్నాడు. రోజురోజుకు వారికి చెల్లించవలసిన వడ్డీ పెరిగిపోయి చివరికి తన వ్యాపారం మొత్తం ఎవరికైనా తాకట్టు పెట్టినా బాకీలు తీరేటట్లు కనపడలేదు. తన పరిస్థితికి మెరుగవక పూర్తిగా దిగజారిపోయింది. ప్రతిరోజు వసూళ్ళకు వచ్చే వడ్డీ వ్యాపారస్తుల ఏజంట్లు అతనిని భయంకరమైన మాటలతో హింసించసాగారు. ఈ పరిస్థితి నుండి తప్పించు కోవడానికి అతనికి ఏ విధమైన దారి కనిపించ లేదు. కనుక ఇక ఆత్మహత్య గత్యంతరమని అనిపించింది. ఒకవేళ తను మరణిస్తే తన కుటుంబాన్ని వడ్డీ అప్పులవాళ్ళు హింసించవచ్చును. కనుక తన కుటుంబము అంతటితో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు.

ఒకరోజు ఉదయం ఎలుకల మందు కొనుక్కొని వచ్చి తన ఇంట్లో దాచిపెట్టాడు. తన భార్య వంట పూర్తి చేసిన తర్వాత ఆ ఆహారంలో ఈ ఎలుకల విషం కలిపి అందరితో చనిపోవాలనుకున్నాడు. సాయంకాలమైనపుడు తన ఏకైక కుమార్తె తన బడినుండి ఇంటికి వచ్చింది. ఆమెకు ఆ రోజు బడిలో గిడియన్సు వారు బహుమతిగా ఇచ్చిన క్రొత్తనిబంధన బ్లూ అట్ట కలిగినది ఇంటికి తీసుకొని వచ్చింది. ఆమె ఆ క్రొత్త నిబంధనను తన తండ్రి అయిన మురుగన్‌కిచ్చి అందులోనుండి ఒక కథ చదివి వినిపించమని అడిగింది.

ఇది తన కుమార్తె ఆఖరి కోరిక అని అతను హృదయములో భావించి హృదయావేశానికి గురై ఆ క్రొత్త నిబంధన గ్రంథమును చేత్తో పట్టుకొని తన కుమార్తెతో కూడ క్రింద కూర్చొని అందులో నుండి ఏదైనా కథా భాగము చదువవలెనన్న ఉద్దేశ్యముతో పేజీలు తిరుగవేయసాగాడు. అప్పుడు తన చూపు యోహాను సువార్తలోని ఒక వాక్యభాగము పైన నిలిచింది.

"మీ హృదయములను కలవరపడనియ్యకుడి
దేవుని యందు విశ్వాసముంచుచున్నారు
నాయందును విశ్వాసముంచుడి" అనే మాటలు చదివాడు. యోహాను సువార్త 14:1. ఈ మాటలు తనను ఉద్దేశించి వ్రాయబడియున్నవి అనుకున్నాడు. యోహాను 14:14 నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును. ఇది చదివి అతను కలవరపడ్డాడు. వెంటనే అతని హృదయము చిన్న పిల్ల హృదయములాగా విశ్వాసమువైపు నడిపించబడింది. యేసు ఇప్పుడు తనకు ఏదైనా సహాయం చెయ్యగలడు అనుకున్నాడు.

ఆ క్రొత్తనిబంధన అలానే చేత్తో పట్టుకొని తన పొరుగున ఉన్న ఓ క్రైస్తవుని వద్దకు వెళ్ళి – యేసును గురించి చెప్పమని అడిగాడు. అప్పుడే ఆ క్రైస్తవుడు యేసు మానవుల పాపములకొరకై సిలువ మరణము పొందిన సంగతి, మరణించి తిరిగి లేచిన సంగతి చెప్పాడు. అప్పుడు మురుగన్ తన హృదయములో పాపపశ్చాత్తాపము చెందాడు. యేసును తన స్వంత రక్షకునిగా అంగీకరించాడు. తన పాపములకై

**తరువాయిభాగం 18వ పేజీలో**

# ఆల్బర్ట్

**లియో టాల్‌స్టాయ్**

రష్యాలోని పీటర్స్‌బర్గ్‌లో ఉన్న ఓ చిన్న పార్కు లోనికి అయిదుగురు యవ్వనస్తులు సంతోషంగా గడపడానికి ఉదయం రెండు గంటలకు వచ్చారు.

అక్కడ చేరిన వారంధరు యవ్వనస్తులే. చాలా షాంపేన్ త్రాగారు. పియోనో వయొలిన్ మరికొన్ని వాయిద్యాలు బాగా వాయిస్తూ చక్కగా నాట్యం చేస్తున్నారు. ఉండేకొలది స్వరము హెచ్చుస్థాయికి వస్తుంది. అయినప్పటికి వారు కోరుకున్న స్థాయిలో వారికి ఉత్సాహము కలుగలేదు. ఏదో వెలితి కనబడుతుంది.

వారంతా దేనికోసమో ప్రయత్నిస్తున్నారనిపి స్తోంది. ఆ సంతోషం పొందడానికి బలవంతముగా ప్రయత్నిస్తుండడం మరి ఎక్కువ విసుకు పుట్టిస్తుంది. ఈ అయిదుగురు యువకులలో ఒకనికి – తన మీద తనకే విసుకు, తన ప్రక్కనున్న వారితో విసుకు అసలు ఆ పార్టీ మొత్తం విసుకు పుట్టిస్తోంది. విసుకుగా లేచి తన టోపి లాక్కుని తలపై పెట్టుకొని ఇంటికి వెళ్ళిపోవాలనే ఉద్ధేశ్యము కలవానివలె బయలుదేరాడు. బయటకు వస్తుంటే ప్రక్కగదిలో నుండి ఇద్దరు వాదులాడుకోవడం వినిపించి, ఆగి, వినసాగాడు.

నీవు రాలేవు – అక్కడ అతిధులున్నారు అని అంటుంది ఓ స్త్రీ గొంతు. దయచేసి నన్ను లోపలికి రానివ్వు. నేను బాగానే ఉన్నాను అంటుంది బ్రతిమలాడినట్లు, బలహీనంగా ఓ మగగొంతు.

అమ్మగారి సెలవులేనిదే నేను నిన్ను లోపలికి రానివ్వను అన్నది ఆ స్త్రీ. నువ్వు ఎక్కడికి వెళ్తున్నావు? ఏం మనిషివయ్యా నువ్వు అన్నది.

తలుపు పెద్ద శబ్ధంతో తెరుచుకొని ఓ ప్రత్యేకము గా కనబడే మనిషి వాకిట్లో నిలుచున్నాడు – భయపడుతూ వంగి నమస్కరించినట్లు. చిన్నకోటు వేసుకొని తలదువ్వుకో లేదు. పెద్దగా ఎత్తులేదు. అతడు ధరించిన చొక్కా మాసిపోయి నట్లుగా కోటులోపల నుండి కనబడుతుంది. అతని వస్త్రధారణ ఎలా ఉన్నా, అతని ముఖం మృదువుగా ఉన్నది. అతని గడ్డం మీద చర్మము మెరుస్తుంది. మాసిపోయినా, బూట్లు, కొంచెం భయపడుతున్నట్లు కనిపించినా వెంటనే రెండు అడుగులు ముందుకు వేసి ప్రక్కనున్న యవ్వనస్తుని చూసి నవ్వాడు. ఆలోచించకుండా ఆ యవ్వనస్తుడు కూడా నవ్వాడు.

అతను ఎవరు? అని మెల్లగా అక్కడి పనివాడిని అడిగాడు ఆ క్రొత్తవ్యక్తి.

ప్రక్క తలుపుతీసుకొని లోపలికి వెళ్ళినపుడు లోపలనుండి సంగీతం వినబడింది.

ఇతను ఒక విలువైన సంగీతకారుడు. అప్పుడప్పుడు యజమానురాలిని చూడడానికి వస్తుంటాడు. డెలినోవ్ నువ్వు ఎక్కడున్నావు? అని బయటనుండి ఎవరో అడిగారు. డెలినోవ్ అనే యవ్వనస్తుడు వెంటనే డ్యాన్స్ రూం లోపలికి వెళ్ళాడు.

ఆ వాయిద్యకారుడు వాకిట్లో నిలుచుని కాళ్ళతో చిన్నగా కొడుతూ లోపల డ్యాన్స్ చేస్తున్నవారిని చూస్తున్నాడు.

రా! వచ్చి నీవు కూడా చెయ్యరాదా! అంటూ వెళ్ళాడు ఒక ఆహ్వానితుడు. వాయిద్యకారుడు ప్రశ్నార్ధకంగా యజమానురాలివైపు చూచాడు. వెళ్ళు, వెళ్ళు అవతల అతను నిన్ను ఆహ్వానిస్తున్నాడు కదా అన్నది. వెంటనే ఆ వాయిద్య కారుడు కొంచెం ముందుకు వెళ్ళి డ్యాన్సు చేస్తున్నాడు. ఆ ప్రక్కకి కూర్చున్న పెద్దాయన డ్యాన్సు చేస్తూ వాయిద్యకారుని మీదకు వచ్చాడు. వాయిద్యకారుడు అనుకోని ఈ సంఘనటకు నాలుగయిదుసార్లు తూలిపోతూ చివరికి మధ్యలో వెల్లకిలా పడిపోయాడు. చాలామంది ఆ పరిస్థితి చూసి పెద్దగా నవ్వసాగారు. అయితే అతను లేచి నిలుచోలేదు. అతనిని డ్యాన్సుకు ఆహ్వానించినవాడు చూస్తూ నిలబడిపోయాడు. సంగీతము ఆగిపోయింది.

డెలినోవ్, యజమానురాలు మొదటిగా పరుగెట్టి పడిపోయిన అతని దగ్గరకు వెళ్ళారు. క్రిందపడినవాడు కుడి

మోచేతి మీద ఆనుకొని నేలవైపు చూస్తూ ఉన్నాడు. అప్పుడు అతనిని లేపి కుర్చీలో కూర్చుండబెట్టారు. ఆ పడినవాడు తన ముఖం మీద పడిన వెంట్రుకలను తలమీదకు లేపుకొని నవ్వుతూ వారడిగిన ప్రశ్నలకు జవాబివ్వలేదు.

ఆల్బర్టుగారు! ఆల్బర్టుగారు! మీకేమైనా దెబ్బలు తగిలాయా? నేను చెప్పాను, మీరు చాలా బలహీనంగా ఉన్నారు, డ్యాన్సు చెయ్యవద్దన్నాను. మరలా చుట్టూ ఉన్నవారిని చూస్తూ – ఈయన నడువలేడు, ఇక డ్యాన్స్ ఎలా చేస్తాడు? అన్నది.

ఈయన ఎవరు? అని ఎవరో అడిగారు.

ఒక ఆర్టిస్టు. బీదవాడు, అయితే చాలామంచివాడు. జాలినొందదగినవాడు, మీరు చూస్తున్నారుగా! అన్నది యజమానురాలు.

ఏమీ పరవాలేదు అంటూ కొంచెం కష్టంగానే లేచి నిలుచున్నాడు. తనకు ఏమీ జరగలేదని నిరూపించుకోవ డానికి అన్నట్లుగా జనం మధ్యలోకి గబగబ వెళ్తూ మరలా తూలిపోయాడు. ప్రక్కనున్నవారు పట్టుకోకపోతే మళ్ళీ క్రింద పడిపోయేవాడే! అతన్ని చూస్తూ అందరూ – నిశ్శబ్దమై పోయారు. అతని కండ్లు నీరసమయినట్లుగా అనిపించినవి. అతను తన మోకాలును రుద్దుకొని ఏమి పరవాలేదు, అంతా బాగున్నది అని వయెలిన్ పట్టుకొనివున్న వ్యక్తి వద్దనుండి వయెలిన్ తన చేతిలోకి తీసుకొని – ఇక మనం కొంచెం సంగీత సాధన చేద్దాము అన్నాడు.

ఇతను ఓ ప్రత్యేకమైన మనిషి అంటున్నాడు ఒకరు. మరొకరు మంచి సంగీత జ్ఞానము ఇతనిలో ఉండినా అది పాడైపోతుంది అన్నారు. అతన్ని చూస్తుంటే జాలివేస్తుంది అన్నారు మరొకరు. అతని ముఖం ఎంత అందంగా ఉందో చూడండి అన్నాడు డెలినోవ్. ఇవేమీ పట్టించుకోకుండా ఆల్బర్టు లేచి నిలుచుని వయొలిన్ తన రొమ్మున ఆనించు కొని పియానో వాయించే అతని దగ్గరకు వెళ్ళి ఒక రాగం చెప్పి తను అదే వాయించ మొదలుపెట్టాడు.

ఆల్బర్ట్ తన చేతి సన్ననివేల్ళు వయొలిన్ క్రింది భాగములో కదిలిస్తూ క్రిందినుండి పైకి నడిపిస్తుంటే ఏవేవో మాటలు వినిపించసాగాయి. కుడిచేతిలోని వాయిద్యాన్ని ముందుకు వెనుకకు లాగినపుడు ఏవో ఆలాపనలు వస్తున్నాయి. ఉండేకొలది వేగం పుంజుకుంటుంది. వింటున్న వారందరు చిన్నగా తమ బాల్యములోకి ప్రవేశించి, జ్ఞాపకాలతో యవ్వనంలోకి ప్రవేశించి, వాయిద్యము వారిని నడిపించే కొలది మధురానుభూతులను అనుభవించ సాగారు.

ఆల్బర్టు కండ్లు మెరుస్తున్నాయి. అవి కొంచెం మూతపడినట్లు, నోరు సగం తెరుచుకొని నిలుచున్నాడు. అలానే నిలబడిపోయాడు. తన్మయత్వముతో వయొలిన్ వాయించసాగాడు. వింటున్నవారు ఎవరికివారే ఒంటరిగా ఉన్నట్లుగా అనుభవములోనికి వెళ్ళారు.

✦ ✦ ✦

డెలినోవ్ తన్మయుడైపోయాడు. తను కూర్చున్న చోటున కండ్లు మూసుకున్నాడు. అతని తొలిప్రేమలోకి నడిచాడు. తను ప్రేమించిన మల్లికను మొట్టమొదటిసారి ముద్దుపెట్టుకున్నప్పుడు కలిగిన తన్మయత్వం ఇప్పుడు మళ్ళీ అనుభవములోనికి వచ్చింది. ఆ అనుభవాలు మళ్ళీ తన జీవితములోనికి రావని భావించాడు. కాని ఆల్బర్టు నైపుణ్యము తననే ఆ మధురానుభూతిలోనికి లాక్కెళ్ళింది. ఇప్పుడు ఆల్బర్టు వాయిస్తున్న పాట అందరికి తెలిసినదే. నాకయితే అనుభవములోనికి మళ్ళీ తిరిగిరాని అనుభవాలే ఇప్పుడు నిన్ను అలరిస్తున్నాయి అని పాడుతున్నాడు. నాకు తిరిగిరాని అనుభవాలే ఇప్పటి నా అనుభవాల ఆలంబన అని అంటున్నాడు డెలినోవ్. తనను ఉద్దేశించి ఆల్బర్టు వాయిద్యాలు నేర్చుకొని ఇతరులకు నేర్పాడు.

ఆల్బర్టు వాయించడం ఆపినపుడు అక్కడి వారందరు చాలా దూర ప్రయాణం చేసి వచ్చినవారివలె ప్రక్కన కూలబడ్డారు. ఆల్బర్టు ఆడినప్పుడు అందరి కండ్లు అతనిమీదకు త్రిప్పారు. మరలా ఈ ప్రపంచము లోనికి వచ్చామే అని ఆశ్చర్యపోయారు. ఏదో చెప్పాలని అంధరు తాపత్రయపడుతున్నారు. కాని ఏమి చెప్పాలో వారెవరికి అర్థం కాలేదు. ఎంత కమ్మగా వాయించాడు అన్నారు. కూర్చీలో కూర్చున్న ఓ ఆఫీసరు నీవు అలసిపోయావా?

**తరువాయి భాగం 24 వ పేజిలో**



Rev.G .Moses Choudary

# MARANATHA VEDA PATASALA

**(A Ministry of Maranatha Visvasa Samajam)**

**Committed to prepare the youth for God and Country**



*Faculty with the Director*

**Faculty Names from Right to Left:**
P. Suvarna Raju MBA; M.Div., Y. V. Srinivasa Rao B.Tech; M.Div., S.Padma M.A (USA), **S. Silas Prakash** M.Com, M.Div (USA), U.Prabhu Kumar B.Th; M.A, P. Prasanna Kumar B.A,M.Div, N.Varaun Deepak M.A; M.Div., K. Living Stone B.Th, (M.Div).

This institution has equipped hundreds of God-called, committed young men and women with sound doctrine over a period of three decades. We offer a balanced curriculum tailored with Biblical, Historical, and Practical subjects. We cultivate spiritual gifts and leadership skills among the students for the future ministry. Our anointed hard working faculty is determined in training the students to reach the culturally diverse people-groups. Seasoned Ministers from abroad will lecture periodically. We give exposure on music and computer along with regular studies. This school is a place for the youth, who are called and committed to the mission with a vision. A certificate will be awarded after the successful completion of prescribed program.

**Courses Offered :**

1. **Bachelor of Theology** (B.Th) మూడు సంవత్సరములు (తెలుగు మీడియం)
2. **Diploma in Biblical Studies** (D.B.S.) రెండు సంవత్సరములు (తెలుగు మీడియం)
3. **Certificate in Theology** (C.Th) **1 Year (English Medium)**



Telugu Medium Batch of 2013

**For Further Information**

We provide Separate Accommodation for Couples & Girls

Last date for submitting application is **June 15th**. The College begins in **the first week of July.**

Our 40 days **SUMMER COURSE** starts on 15th April and ends on May 25, 2013

**Rev. Siripurapu Silas Prakash,**
M.Com., M.Div., (USA)
Director, Maranatha Veda Patasala
F.No: MIG- 31, D.No: 50-43-9,
P& T Colony, Seethamma Dhara,
Visakhapatnam-530 013
Phones: 9949590555, 9848124651

# పిరమిడ్స్ ( ఆసెనతు పుస్తకం నుండి )

"చిన్న పిరమిడ్లన్నీ సమాధులే కానీ ఈ పెద్ద పిరమిడ్ అదే 'చియోప్స్' అనునది మాత్రం సమాధి కాదు" అన్నాడు థేమాను. "అదెట్లా?" అడిగాడు యోసేపు ఆసక్తిగా.

"ఈ పెద్ద పిరమిడ్‌ని చాలా పెద్ద రాళ్ళతో కట్టారు. ఎంత పెద్ద రాళ్ళంటే ఒక్కరాతిని రెండవందల మంది బలమైన మనుష్యులు పైకి ఎత్తాలని ప్రయత్నిస్తే ఒక అంగుళంలో ఎనిమిదవ వంతు మాత్రం పైకి ఎత్తగలరు. దీని అడుగు పునాది పద్నాలుగు ఎకరాల వైశాల్యం అయితే మొత్తం పిరమిడ్ కట్టబడిన అడుగు భాగము పదమూడు అడుగులు నిచ్చెన మెట్లులాగ పేర్చిన ఈ పెద్ద రాళ్ళు మొదటివరసలో అడుగు వరసలోని రాళ్ళు నాలుగు అడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పు. తర్వాత వరసలో మూడుఅడుగుల వెడల్పు, నాలుగు అడుగుల పొడవు అదే విధముగా రెండవ వరసలోని రాళ్ళు మూడు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు. ఈ విధముగా పదమూడవ వరస పూర్తయిన తర్వాత పిరమిడ్ లోపలున్న రాజుగారి, రాణిగారి గదులలోకి దారి ఏర్పడుతుంది. అంతేకాదు ఈ పిరమిడ్ యొక్క నాలుగు మూలలు భూమియొక్క నాలుగు మూలలకు సమానంగా కట్టారు. ఇది భూమి యొక్క పదమూడవ అక్షాంశము మీద కట్టబడింది.

అంటే ఈ పిరమిడ్ కట్టిన వారికి భూగోళశాస్త్రము, ఆకర్షణశక్తి గురించి భూమియొక్క 'గరిమనాభి పీఠము' ఎక్కడ ఉన్నదో తెలుసునన్న మాట. దీని ఎత్తు ఐదువందల అడుగులు. ఒక రహస్యం ఉంది. ఏమిటంటే, నాలుగు పలకలగా కట్టబడి ఒక ప్రక్కనేల ఆనిన భాగము (365) మూడువందల అరవై అయిదు అడుగుల కొన్ని డిగ్రీలు" అన్నాడు థేమాను. యోసేపు ఆశ్చర్యపోయి "థేమాను.. ఆగు.. ఆగు... ఏంటన్నావ్? మూడువందల అరవై ఐదు అడుగుల కొన్ని డిగ్రీలా? అంటే భూమి సూర్యుని చుట్టూ తిరిగే రోజుల కొలత కదా? సంవత్సరానికి మూడు వందల అరవై అయిదు దినముల మీద కొన్ని గంటలు సూర్యుని చుట్టూ ఈ భూమి తిరుగుతుంది కదా! పిరమిడ్ కొలతలకు భూమికి సంబంధం ఉన్నట్టుంది కదూ!"

"ఔను, ఈ పిరమిడ్ కట్టబడిన రాళ్ళు ఏదో ఒక ప్రవచనము చెప్తుంది అంటారు. అంటే దేవుడు మానవుని జన్మ అవతరించుతాడని తర్వాత మరలా రెండవసారి వస్తాడని అప్పటి వరకు తాను ఇలాగే భూమిమీద పడిపోకుండా ఉండిపోగలనని చెప్తుంది. దీని ముఖ్యమయిన మూలరాయి పునాదిలో వేయబడక, శిరస్సున వేయబడింది. అందువలన దీని కట్టుబడి క్రింద నుండి కాక మధ్య నుండి పైకి మెట్లులాగా కట్టి తర్వాత నాలుగు ప్రక్కలా కట్టియుంటారని. అయినా ఇంత పెద్దరాళ్ళు ఐదువందల అడుగుల ఎత్తుకు ఎలా తేగలిగినారో ఈ నాటికి శాస్త్రజ్ఞులకు కూడా అర్థం కావటం లేదు" అని చెప్పాడు థేమాను.


**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF HANNA KRUPA MONTHLY**

| | | | |
|---|---|---|---|
| 1. | Place of Publication | : | ONGOLE |
| 2. | Periodicity of its Publication | : | Monthly |
| 3. | Printer's Name | : | K. E. Rajendra |
| | (Whether Citizen of India) | : | Indian |
| | Country of Origion/Address | : | 5th Lane, Cloughpet, Ongole - 523 001 |
| 4. | Publisher's Name | : | K. Samuel Rajendra |
| | (Whether Citizen of India) | : | Indian |
| | Country of Origion/Address | : | Krupadanam Street, Cloughpet, Ongole - 523 001 |
| 5. | Editor's Name | : | K. Samuel Rajendra |
| | (Whether Citizen of India) | : | Indian |
| | Country of Origion/Address | : | Krupadanam Street, Cloughpet, Ongole - 523 001 |

I, K. Samuel Rajendra here by declares that the particulars given above are true to the best of my knowledge and belief.

Date : 22-03-2013

(Sd.) ***K. Samuel Rajendra***
Signature of the Publisher

## క్విజ్ ఏప్రిల్ నెల ప్రశ్నలు 94

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**నహూము 1 నుండి 3వ అధ్యాయము వరకు**

**యోనా గ్రంథము తదుపరి వెలువడిన దేవోక్తి. యోనా కాలములో మారుమనస్సు పొంది తిరిగి దుర్మార్గులుగా మారిన నినెవెను గురించిన ప్రవచనము. యోనా పిదప అబద్ధ ప్రవక్త వచ్చి నినెవె వాసులను చెదరగొట్టినట్లు 1 : 11 లో చూడగలము.**

**1. అష్షూరు నాశనమైతే పండుగ ఎవరికి?**

**2. 3:8లోని టీబి లేక పట్టణము గుర్తుపట్టండి.**

## మార్చి నెల ప్రశ్నలకు జవాబులు:

**1. వేదనలు వచ్చుటకు కారణములేమి?**

**జవాబు:** రాజు లేకపోవుట, ఆలోచనకర్త నశించిపోవుట (మీకా 4:9)

**2. దేవుడు అడిగే ఉత్తమమైన మూడు విషయములు (పనులు) ఏవి?**

**జవాబు:** న్యాయముగా నడుచుకొనుట, కనికరమును ప్రేమించుట, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుట (మీకా 6:8)

**ఫిబ్రవరి నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ డానియేల్ (నరసరావుపేట)**

## ఈ నెల పోషకులు :

**ఫిబ్రవరి 21 నుండి మార్చి 20, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 2500 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2000 |
| డా. పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 700 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాదు | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీ తాడిగిరి విజయబాబు | గుంటూరు | 500 |
| శ్రీ డి.జి. రాజేశ్వర్‌రావు | విశాఖ | 500 |
| శ్రీ యం.యస్. కృష్ణమూర్తి | చీరాల | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| రెవ. కె. విజయచంద్ర | బెంగుళూరు | 2000 |
| బ్రదర్ విల్లియం రాజ్ బోడా | రేపల్లె | 2000 |
| డా. చిక్కాల నతనయేలు | చీరాల | 1000 |
| డా. మణిబాబు, స్నేహ | ఒంగోలు | 1000 |
| శ్రీ కుమ్మరకుంట్ల జాన్‌పాల్ | ఒంగోలు | 1000 |
| శ్రీమతి విజయకుమారి | 4వలైను, క్లోపేట | 600 |
| పాస్టర్ విక్టర్‌పాల్ | కరవది | 500 |
| శ్రీ పుల్లయ్యగారు | క్లోపేట, ఒంగోలు | 500 |
| కుమారి జ్యోతి | కరవది | 500 |
| శ్రీమతి ఆశ్న | క్లోపేట, ఒంగోలు | 500 |
| డా. ప్రభావతి | దర్శి | 500 |
| శ్రీ రామ మోహన్‌రావు | క్లోపేట, ఒంగోలు | 200 |
| శ్రీ రామారావు | ఒంగోలు | 200 |
| శ్రీ జి. భానుమూర్తి, | యస్.యన్.పాదు | 200 |
| శ్రీ బి. విజయం | బేస్తవారిపేట | 200 |
| శ్రీమతి సుమతి చక్రవర్తి | ఒంగోలు | 200 |
| శ్రీ జయంత్ కుమార్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి జి. కళావతి జాకబ్ | ఒంగోలు | 200 |
| శ్రీ ప్రేమచంద్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి లీనావతి | ఒంగోలు | 200 |
| శ్రీ కడియం ప్రసాదబాబు | ఒంగోలు | 200 |
| డా.రాజగోపాల్ | ఒంగోలు | 200 |
| శ్రీ మాథ్యూస్ | ఒంగోలు | 200 |
| శ్రీ కె. ఆల్విన్ | ఒంగోలు | 200 |

# విశ్వాసము - విజయము



జరిగిన కథ – లాంగ్లీతో కలిసి రామాయపట్నం సెమినరి చర్చి గోపురం ఎక్కాలని జోసఫ్ అంకుల్ దగ్గర తాళాలు తీసుకొని చర్చిలోగుండా ఎడమప్రక్కన గదిలోనికి వెళ్ళి పైకి చూశాము.

పైకి మెట్లు లేవు. ఒక అంతస్తుకి మరొక అంతస్తుకి మధ్యలో మనిషి దూరేంత రంధ్రము. ఆ రంధ్రానికి క్రింద పక్క వందల్లో నల్లటి పేడ పురుగులు ఉన్నాయి. రాతి కట్టడంలో బొక్కలు ఉన్నాయి. నాలుగైదు బొక్కలు క్రిందకు ఒకేలైనులో ఉన్నాయి. పై అంతస్తులో వాడు కాలుజారి పడితే నేరుగా వరుసలో ఉన్న బొక్కల ద్వారా నేలమీదకు వస్తాడు. అలా ఎందుకు కట్టారో! ఆ పురుగులను చూస్తుంటే ఒళ్ళు జలదరిస్తుంది. లోపల అంతా చీకటి. ఒక రంధ్రములో నుండి పై అంతస్తుకు వచ్చి చూస్తే నాలుగైదు పురుగులు చొక్కా మీద ప్యాంటుమీద ఉన్నాయి. మేమిద్దరం అలసిపోలేదు. కాని భయపడుతున్నాము అని తెలుసు. క్రింద పడతామన్న భయముకాదు. పై శిఖరం మీదకు వచ్చినపుడు క్రిందనుండి ఎవరైనా మమ్మల్ని చూస్తే? కాని తప్పదు. శిఖరానికి వచ్చాము. తూర్పుకు చూస్తే సముద్రము అంచు వెండితో గీతగీచినట్లుగా క్రిందికి చూస్తే మనుష్యులు చీమలకంటే చిన్నవారిగా కనిపించారు.

తలెత్తి చూస్తే ఆరడుగుల గోపురం మీద ట్యూబు లైటు ఉన్నది. ఆ ట్యూబు లైటు దగ్గరికి వెళ్ళడానికి ఓ సన్నని ఇసుపసువ్వ బిగించి ఉన్నది. గట్టిగా లాగితే ఊడి వచ్చేంతగా ఉన్నది. విపరీతముగా గాలి వీస్తోంది. ఇప్పుడు తుమ్ము వచ్చినా అపాయమే. ఆ పై అంతస్తు మీద మధ్యలో ఉన్న సువ్వ పట్టుకొని చుట్టూ తిరిగాను. లాంగ్లీ కూడా తిరిగాడు. ఇప్పుడు క్రిందికి ఎలా దిగాలి? అర్థం కావడం లేదు. ఎక్కేటప్పుడు ఇవన్నీ ఆలోచించలేదు. గోపురం ఎక్కకముందు దాని సంగతి ఏమి తెలియదు. కాని ఇప్పుడు గోపురం సంగతి? ఇప్పుడు ఎవరైనా ఏమి చెయ్యగలరు? ఎక్కక ముందు అయితే ఎక్కడం అంటే ఎక్కకకుండా మానుకోవచ్చు. కాని ఎక్కిన తర్వాత దిగడానికి మానుకోలేము కదా! నా ఆలోచనలే లాంగ్లీ మనసులో ఉన్నట్లున్నాయి. అయినా పైకి గంభీరంగా ఉన్నాడు.

ఆరేయ్! పైకి వచ్చాము కదా! ఇక ప్రార్థన చెయ్యి, దిగుదాము అన్నప్పుడు వాడెంత భయపడుతున్నాడో నా కర్థమైంది. వాడు లావుగా ఉంటాడు. నేను సన్నగా ఉంటాను. నేనేమి మాట్లాడకుండా కండ్లు మూసుకోకుండా ప్రార్థన చేశాను. నేను ఆమేన్ అనగానే వాడికి ధైర్యం వచ్చినట్లున్నది. గబగబ దిగడానికి మొదలుపెట్టాడు. వాని వెనకాలే నేను దిగడం మొదలుపెట్టాను. దిగడం కష్టంగా లేదు. కాని భయంగా ఉన్నది. పది నిమిషాలలో కిందికి వచ్చాము. క్రింద అంతస్తులో క్లాసురూములో కొందరు కూర్చున్నారు. ఇంకా అందరు క్లాసుకు రాలేదు. మేము అక్కడ ఉన్న రెండు పాత టైర్లలో ఒకదానిని పట్టుకొని బయటకు వస్తుంటే క్లాసులో (అంతా యాభై సంవత్సరాలు దాటినవారే) వారంతా మమ్మల్ని చూస్తున్నారు. మేమిద్దరము అక్కడ కొంచెం నిలుచుని టైరును పరీక్షగా చూసి ఇది పనికిరాదురా! శ్యాము లోపల పెట్టిరా అని లాంగ్లీ అంటే నేను లోపల పెట్టి వచ్చాను.

మేము లోనికి వస్తే మా రూంమేట్సు ఎక్కడికి వెళ్ళావురా? అని అడుగుతున్నారు. ఏమీ మాట్లాడకుండా పుస్తకాలు తీసుకొని మా క్లాసుకు వెళ్ళాము. సాయంకాలం క్లాసు అయిన తర్వాత శిఖరం తాళాము, కాంపౌండు సూపర్ వైజర్ గారికి ఇవ్వాలి. అప్పుడు ప్రమీల ఉంటే కష్టమే అనుకొని క్లాసు జరిగేటప్పుడు పాస్ కని బయటికి వచ్చి గబగబ జోసఫ్ గారింటికి వస్తే రేచల్ ఆంటి ఇంట్లో ఉన్నది. ఆంటీ! తాళాలు ఇదిగో అని బల్లమీద పెట్టి వచ్చిక్లాసులో కూర్చున్నాము.

జుటికె జోసఫ్‌గారి పెద్ద కుమార్తె హేలక్క – ఒంగోలు మిషన్ హాస్పిటల్‌లో నర్సింగ్ చదివి అక్కడే నర్సింగ్ చదివిన ఫ్రాన్సిస్ అన్నని పెండ్లి చేసుకొని ఇద్దరు

ఒంగోలు మిషన్ హాస్పిటల్‌లో పనిచేస్తున్నారు. నేను కాలేజికి వెళ్ళేటప్పుడు దారిలో ఉన్న హేలక్క దగ్గరికి వెళ్ళేవాడిని. ఆ దంపతులు రామాయపట్టణం వచ్చారని తెలిసి మేమంతా ఇంటికి వెళ్ళాము.

మమ్మల్ని చూసి అక్క, బావ చాలా సంతోష పడ్డారు. ఇప్పుడు వాళ్ళకి నాలుగునెలల పాప కూడా ఉన్నది. హేలక్క పాపను ఎత్తుకొని కూర్చుంది.

అక్కా పాపని ఇవ్వవా? అన్నాను.

ఇవ్వనురా! మీరు ముఖం మీద ముద్దు పెట్టుకుంటారు అన్నది.

మరెక్కడ ముద్దుపెట్టుకోవాలి? అన్నాను.

పాప పాదాల క్రింద ముద్దుపెట్టుకోవాలి అన్నది.

నేను పెట్టుకోను అన్నాను.

ఏం? అన్నది.

ఈ పాప పెద్దయిన తర్వాత మమ్మల్ని చూసి పాదాలు ముద్దుపెట్టుకున్నది మీరేనా అని అడగదా? అన్నాను.

అదేమో నాకు తెలియదు. నేను పాపను ఇవ్వను అన్నది.

బ్రతిమలాడి చివరికి పాదాలమీద ముట్టుకున్న తర్వాత పాపని నా చేతికిచ్చింది. హేలక్క రామాయపట్నం వచ్చిన తర్వాత కొంచెం ఇంటి వాతావరణం బాగున్నది. రెండు రోజుల వరకు శిఖరము ఎక్కిన అనుభవము మా మనసులో బాగా పనిచేసింది. అంతకంటే బుద్ధిలేని ఆలోచన మరొకటి ఉండదు. మరణించడానికే ఎక్కువ వీలున్న మార్గములో తిరిగివచ్చాము కదా? అనుకువేవారము.

నాల్గవరోజు రాత్రి డివోషన్. ప్రతిరాత్రి డివోషన్ ఉంటుంది. చాలా ఆత్మీయముగా ఉంటుంది. బ్రదర్ జి.ఆర్.క్రో. అనే అమెరికన్ సికింద్రాబాద్ నుండి వచ్చాడు. ఆయన వాక్యము చెబుతున్నాడు.

మీకు ప్రియమైన స్నేహితులు మీ ప్రక్కన ఉంటే లేచి ఎడంగా కూర్చోండి. అప్పుడు మీకు దేవుని సన్నిధి ప్రియంగా కనబడుతుంది అన్నాడు. అందరు లేచి నిలుచుందాం అన్నాడు. అలా నిలబడినపుడు మా స్థానాలు మారాయి. నేను కొంచెం ముందుకు వెళ్ళాను.

వాక్యము ముగించినపుడు ఆయన ప్రభువును స్వరక్షకునిగా అంగీకరించిన వారు చేయి పైకి చూపించ మన్నాడు. ఆరోజు మే 11వ తారీఖు. నేను చేయి పైకెత్తాను. అలా చేయి పైకెత్తిన వారందరిని ఆల్టరు వద్దకు రమ్మన్నాడు. కాని నేను వెళ్ళలేదు. నేను యేసుప్రభువును అంగీక రించాను. ప్రభువుకు తెలుసు అనుకున్నాను. కాని ప్రార్ధన అంతా ముగిసిపోయి అందరు వెళ్ళిపోయిన తర్వాత క్రో దొరగారి దగ్గరికి వెళ్ళి నిలుచున్నాను. ఆయన నా వైపు చూశాడు. ఆయన ప్రక్కన రామాంజులుగారు ఉన్నారు. నేను దగ్గరికి వెళ్ళి ప్రార్ధన చేస్తారా? అన్నాను.

ఎవరికోయ్ అన్నాడు దబాయించి రామాంజులు గారు.

నేను మాట్లాడకుండా క్రో దొరను చూస్తున్నాను. ఆయన కుడిప్రక్కకు రమ్మని సైగచేశారు. అటువెళ్ళాను. ఆయన తలమీద చెయ్యి ఉంచి ప్రార్ధనచేశాడు. రెండువందల మీటర్ల పరుగుపందెంలో ఫస్టు వచ్చిన వానికున్నంత ధీమా కలిగింది. సంతోషంగా రూం దగ్గరికి వస్తే లాంగ్లీ, నా తమ్ముడు జోసఫ్ – ఎక్కడికి వెళ్ళావురా? అంటూ వచ్చారు. ఏంటిరా ముఖం వెలిగిపోతుంది? అన్నారు. ఔనురా! ఎంతోకాలంగా సాధించలేనిది, ఈరోజు గెలిచాను అనే భావన నాలో ఉన్నది అన్నాను. అంటే మారుమనస్సు పొందావా? అన్నారు. లాంగ్లీ – నేను చూశారా, నువ్వు చెయ్యి పైకెత్తటం. కాని ఆల్టరు దగ్గరికి వెళ్ళలేదుగా అన్నాడు. నేనేమి మాట్లాడలేదు కాని నిజంగానే నా ముఖం వెలిగిపోతుంది. నా హృదయం తేలికగా ఎంత తేలికగా ఉందో చెప్పలేను.

ఆఖరిరోజు అందరు సముద్రతీరానికి మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరి పోయాము. అక్కడికి చేరేటప్పటికి నాలుగు గంటలయింది. స్త్రీ పురుష పిల్లలు అంధరు వచ్చారు. సాయంకాలం ఆరుగంటలకు అందరు సెమినరి తట్టుకు బయలుదేరారు. పదిమంది యవ్వనులు మాత్రం సముద్రము వద్ద నిలబడిపోయాము.

సాయంకాలం తొమ్మిది గంటలకు ఇంటికి బయలుదేరారు. సగం దూరం నడిచేటప్పటికి భారీ దేహం

కలిగిన గందం దేవదానంగారు (ఒంగోలు మిషన్ హాస్పిటల్ పాస్టరు) ఒక్కరే బహు భారమైన దేహాన్ని ఈడ్చుకుంటూ ఆ ఇసుకలో వస్తున్నాడు. దూరంలో మమ్మల్ని చూసి నిలబడి పోయాడు. ఆయన పెద్ద కుమారుడు జిడ్డా మోషే మీద ప్రేమతో వస్తున్నాడు.

మేమింతమందిమి ఉండగా వాడేమవుతాడని భయపడ్డావా మామా? అన్నాడు లాంగ్లీ.

మీరందరు సమానమేలేయ్యా! అన్నాడు.

అది తండ్రి ప్రేమ. మీకు పిల్లలు పుడితే మీకు తెలుస్తుందిలే! అన్నాడు పాస్టరు దేవదానముగారు.

నీకొడుకు లాంటి కర్రివాళ్ళు మాకు పుట్టరులే! కర్రావులాగా అన్నాడు లాంగ్లీ.

రూంకి వచ్చిన తర్వాత ప్రక్కరూంలో ఉంటున్న జేసురాన్ అనే కేరళ యవ్వనస్తుడు (సెమినరి స్టూడెంటు) నన్ను పిలిచాడు. నేను అతని రూంకి వెళ్ళాను.

మీకు ప్రభువును అంగీకరించారు కదా అన్నాడు.

మీకెలా తెలుసు? అన్నాను.

ప్రభువు బయలుపరిచాడు అన్నాడు.

మీరు ఎల్లుండి మీ ఊరికి వెళ్ళిపోతారు కదా! కూటాలు అయిపోతాయి. కాని మీరు ఒక్కరే నాలుగురోజులు ఇక్కడ ఉండండి. ప్రార్ధనతో శక్తి పొందుతారు అన్నాడు.

నేను కొంచెం ఆలోచించి సరే అన్నాను.

ఆ గదిలోనుండి బయటకు వచ్చి శ్యాం లాంగ్లీతో చెప్పాను. ఒరే నాలుగురోజుల తర్వాత ఎట్లాగయినా ఒంగోలు వస్తావు కదా! మళ్ళీ కథ మామూలేగా. మాతో రారా ఒంగోలు అన్నాడు.

లేదు లేరా! ఇది దేవునిచిత్తమని నమ్ముతున్నాను అన్నాను. వాడు అదో రకంగా చూసి నీ ఖర్మ అన్నాడు. పరిశెపోగు సామ్యేలు వాడి అసలు పేరు. వాడి తండ్రి ఒంగోలు మిషన్ హాస్పిటల్‌లో పనిచేసే జార్జిగారు. వాళ్ళ ఇల్లు ఒంగోలు కబాడిపాలెం ప్రక్కన బేకర్ గార్డెన్స్‌లో. గుంటూరు ఎ.సి.కాలేజిలో చదివేటప్పుడు హాస్టల్‌లోనివారు మమ్మల్నిద్దరిని సామ్యేలు1, సామ్యేలు2 అనేవారు. లేకుంటే వాడిని లాంగ్లీ అని నన్ను లింగ్లీ అని పిలిచేవారు.

## 3 వ పేజి తరువాయిభాగం

దేవుడే మనకు సవాలు విసురుతున్నాడు. "మీరు దీని చేసి – నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదను. ఆయన కుమ్మరిస్తే అంతా కూడా మనం చేదవేసుకోలేనంత మనం పట్టుకోలేనంత విస్తారము నేను ఇస్తాను అని అనలేదు. నేను కుమ్మరిస్తాను అంటున్నాడు నా దేవుడు. నేను ఎక్కడికి వెళ్ళినా నాకు ప్రతినెల చందా ఇచ్చే స్నేహితుల వద్దనైనా సరే – నేను ధైర్యంగా, బిగ్గరగా చెప్పేదేమంటే నా గిన్నె నిండి పొర్లుచున్నది. నీ గిన్నె నిండిపొర్లుతుంటే మా చందా ఎందుకు అనుకుంటారేమో అనే ఆలోచన. అనుకోనివ్వు. నీకు వచ్చే ప్రతిపైసా మనుష్యులు కాదు ఇచ్చేది. అది సైన్యముకధిపతియగు యెహోవా మాట. మలాకి 3:10

ఇక్కడ కొళాయి బంద్ అయితే ప్రక్కనే నీళ్ళ ఊట చూచేటట్లు మన కన్నులుతెరుస్తాడు ఆది.21:10. ఈ అనుభవములోనికి వచ్చినపుడు అది మనం వర్ణించలేము. ఈ అనుభవములోనే తన బిడ్డలు దీవించబడాలని దేవుని అభిలాష.

...... యెహోవా హస్తము కురచకాలేదు.

ఆయన చెవులు మందముకాలేదు. మీ దోషములు (పదియవ భాగమును, ప్రతిష్టార్పణలను ఇయ్యక దొంగిలితిరి మలాకి 3:8) మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను.

## 12వ పేజి తరువాయిభాగం

ఆ క్రైస్తవ సహోదరుని దగ్గర ఏడ్చి ప్రార్ధించాడు. ఒక వారంలో అతనికి చెల్లించవలసిన వ్యాపారస్తులు డబ్బు చెల్లించడం ప్రారంభించారు. పెద్ద పర్వతమువలె ఉండిన తన సమస్య లన్నియు కరిగిపోవడం మొదలైనవి. ఒకదాని తర్వాత ఒకటిగా అప్పులన్ని తీరిపోయాయి. అతను అప్పులేని వానిగా మిగిలిపోయాడు.

గిద్యోనీయుల ద్వారా తన ఇంటికి పంపించబడిన క్రొత్త నిబంధన గ్రంధము తన బాధాకరమైన జీవితము, ఆత్మహత్య, నుండి విడిపించి యేసు రక్షణలోకి తన కుటుంబమును నడిపించినది అని చెబుతాడు మురుగన్.

# వాక్యంలోని వనితలు



- శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు

## గుణవతి :

వాక్యంలో సుగుణాలు కలిగిన వనితలు ఎంతోమంది వున్నారు. వారి సుగుణాలు నేర్చుకొని మన జీవితాల్లో వాటిని అనుసరించవలసిన అవసరం ఎంతో వుంది. అందుకే "గుణవతి"లో ఎంత మంచి సుగుణాలు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ప్రాముఖ్యం.

అసలు 'గుణవతి' అనే స్త్రీ వాక్యంలో ఎక్కడా లేదు. కాని ఆమె సుగుణాలు మాత్రం వున్నాయి. అవసరమైనవీ, అనుసరించవలసినవీ సుగుణాలే గనుక గుణవతిని గూర్చి తప్పక తెలుసుకోవాలి.

"గుణవతియైన భార్య దొరుకుట అరుదు.

అట్టిది ముత్యము కంటె అమూల్యమైనది" సామెత 31:10

సామెతలు 31వ అధ్యాయంలో గుణవతికి ఉండవలిసిన లక్షణాలు చక్కగా వివరించబడ్డాయి.

"గుణవతి ఎంతో యదార్థమైనది! సత్యమైనది!! పవిత్రమైనది ఆమె భర్తకు ఆమెపై ఎంతో నమ్మకం. ఆమె అతనికి ఎప్పుడూ మేలు చేస్తుందే గాని కీడు ఎప్పుడూ తలపెట్టదు. అతడు చేసే పనులన్ని అతనికి లాభం చేకూర్చేవిగా ఉండడానికి ఎప్పుడూ (సామె 31:12,13) "చాలామంది కుమార్తెలు పతివ్రతా ధర్మము ననుసరించారు గాని వారందరిని నీవు మించిన దానవు" అని ఆమె భర్త ఆమెను పొగుడుతాడు (29) యదార్థమైన ప్రవర్తన కలిగి నీతి ననుసరించుచూ హృదయపూర్వకంగా నిజం పలుకువాడే కదా యెహోవా గుడారములో అతిథగా ఉండతగినవాడూ, పరిశుద్ధ పట్టణంలో నివసింపతగినవాడూ (కీర్త 15:2,3) భర్తలను మోసం చేస్తూ యదార్ధ ప్రవర్తన లేని స్త్రీలు నేర్చుకోవలసిన గుణం ఇది!

"గుణవతి" చాలా కష్టపడి పనిచేస్తుంది. చురుకు గల స్త్రీ ఆమె. చీకటితోనే లేచి తన ఇంటి వారికొరకు పనిచేస్తుంది. తన కుటుంబం కొరకు మాత్రమే గాక పనివారికి కూడా భోజనం సిద్ధపరుస్తుంది. తను జాగ్రత్తగా కూడ బెట్టి వ్యాపారం కూడా చేస్తుంది. నడుము కట్టుకొని తన చేతులతో బలంగా పనిచేస్తుంది. రాత్రి వేళ కూడా దీపం ఆర్పకుండ పనిచేస్తూనే ఉంటుంది. వ్యాపారంలో లాభం ఎలా వస్తుందో స్వానుభావంతోనే తెలుసుకో గలుగుతుంది (15-19)

చురుకుగా నుండుట గొప్ప భాగ్యము (సామె 10:12)

సోమరీ, చీమల యొద్దకు వెళ్ళుము

వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము (సామె 6:6)

"గుణవతి" చాలా దయ కలిగినది. ప్రేమ కలిగింది కూడ! తను కష్టపడి సంపాదించి జాగ్రత్త చేసినదంతా తానే అనుభవించాలనుకోదు. దీనుకు, దరిద్రులకు తన చేతులు చాపి పంచిపెడుతుంది. (20వ) వారి అవసరాల్లో ఆదుకుంటుంది.

బీదలను కటాక్షించువాడు ధన్యుడు (సామె 14:21)

బీదలను కనికరించువాడు ఆయనను ఘనపరచువాడు (సామె 14:31)

"గుణవతి" తన కుటుంబ శ్రేయస్సు కొరకే ప్రయాస పడుతుంది. తన ఇంటి వారందరు సన్నని నారబట్టలు, రక్త వర్ణవస్త్రాలు ధరించుకోడానికి సిద్ధం చేస్తుంది. తన ఇంటివారికి చలి తగులుతుందని భయపడదు నిద్రించడానికి మంచి పరుపులు సిద్ధం చేస్తుంది (21,22వ) ఆమె భర్త దేశపు పెద్దలతో కూడా కూర్చుండేంత పేరుగొన్న వాడై యుంటాడు. తన కుటుంబాన్ని గొప్ప ఘనత కలిగిన దానిగా నిలబెట్టుకో గలుగుతుంది.

ఘనతకు ముందు వినయముండును (15:33)

"గుణవతి" తాను నోరు తెరిచి జ్ఞానయుక్తంగా మాట్లాడుతుంది. ఆమె కృపగల ఉపదేశాన్ని ఇతరులకు బోధిస్తుంది. (26వ) కొందరు నోరు తెరిచి ముసలమ్మ

**తరువాయిభాగం 28వ పేజిలో**

# మతమార్పిడి వాస్తవమా?

4

గుండాబత్తిని, విశాఖ

నారదుడు కూడా ఒక మహాముని. అతడు బ్రహ్మ కుమారుడు. నారదునికి మరణము ఉండదు. అతనికి తెలియని విద్యంటూ లేదు. అన్ని కాలాలలో, అన్ని యుగాలలో ఉంటాడు. నారదుడు ముల్లోకాలు తిరుగుతుంటాడు. దేవతలు, దేవుళ్ళు, దైవ అవతారాలు అనబడు వారందరితో నారదునికి సంబంధ బాంధవ్యాలు ఉంటాయి. ఒకసారి బ్రహ్మ నారదుని శపిస్తే నారదుడు కూడా తిరిగి బ్రహ్మను శపిస్తాడు. నారదుడు అంతటి సామర్థ్యము గలవాడు.

అంతటి నారదునికే – మనోవేదన, అశాంతిగల సమయాలు ఉన్నాయి. తన మానసిక సాంతికి, అలజడికి తరుణోపాయము చెప్పమని సనత్కుమారుని అర్థించాడు. ఇక మనలాంటి మామూలు వాళ్ళగతేమిటి?

వాస్తవమేమంటే – మానవులు నెమ్మదిలేని పరిస్థితులను ఎదుర్కుంటూ ఉంటారు. యావత్ మానవాళికి యేసుప్రభువు ఒక ఆహ్వానం ఇఛ్చారు. ఈ క్రింది వాక్యం చదవండి.

ప్రయాసపడి భారము మోసుకొనుచున్న సమస్త జనులారా! నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును. మత్తయి 11:28

బాధలలో నున్నవారెవరైనా, పై మాటలు వింటే – ఆశ చెందుతారు. యేసుప్రభువు చెంతకు వెళ్తారు. యేసుప్రభువు చెప్పిన ప్రకారం – ఆయన వారి బాధ నివారణ చేస్తే, వాళ్ళు ఆయన దగ్గర స్థిరపడిపోతారు. వాళ్ళవలె బాధలలో ఉన్నవాళ్ళకు – వారికి దొరికిన మార్గమును వివరిస్తారు. ఇతర పీడితులుకూడా వచ్చి, మేలు పొందవచ్చు. ఇందులో తప్పేముంది? దీన్ని మతమార్పిడి అనియు, ఇదేదో నేరమనియు, లేబుళ్ళు అంటిస్తే ఎలా?

నారదుడు తన బాధలు సనత్కుమారునితో చెప్పుకొన్నందున ఆయన దగ్గర వేడుకున్నందున, ఇండియాలోని దేవతలు, దేవుళ్ళు అడ్డు తగల్లేదు. మా దగ్గర నీ బాధలు చెప్పుకోవాలిగాని, సనత్కుమారుని దగ్గర చెప్పుకోవడం ఏమిటియని నారదుని ద్వేషించలేదు. ఇంతటి విశాల హృదయంగల హిందూ దేశములో – మతమార్పిడి నేరమనే ఉద్యమం తెచ్చి – ఎవరినీ బాధపెట్టకూడదు.

దుర్యోధనుడు ఒక పర్యాయము ఇలాగన్నారు :

జానామి ధర్మం న చ మి ప్రవర్తి
జానామి అధర్మం న చ మి నివృతిః
కేనాపి దేవేన్ హృదిస్థితేన్
యథా నియుక్తోస్మి తథా కరోమి

మహాభారతం (పాండవ గీత)

ధర్మమంటే ఏమిటో నాకు తెలుసు కాని దానిని నేను చేయలేకున్నాను. అధర్మమంటే ఏమిటో నాకు తెలుసు. కాని నేను దానిలో నుండి బయటకు రాలేకున్నాను. ఏదో ఒక అదృశ్య శక్తి నాలో ఉండి నన్ను నడిపిస్తుంది.

గుండాబత్తిని స్వేచ్ఛానువాదం

దుర్యోధనుడు తనలో కొనసాగుచున్న ఒక అంతరంగ పోరాటాన్ని గూర్చి తెలియజేస్తున్నారు. ఇది ఆయన ఒక్కడికే పరిమితం కాదు. మానవుడన్న ప్రతివాడిలో ఈ పోరాటం ఉంటుంది. ఈ పోరాటంలో ఓడిపోయిన ప్రతిసారి – మానవుడు ఏదో ఒక నేరము లేక పాపము చేస్తుంటాడు. ఈ సత్యాన్ని గూర్చి బైబిలు గ్రంథము ఈ విధంముగా తెలియజేస్తుంది.

ఏ భేధమును లేదు. అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. రోమా 3:23

ఒక అదృశ్య శక్తి నాలో ఉండి నన్ను ఇలా నడిపిస్తుంది అని దుర్యోధనుడంటున్నాడు. ఈ శక్తినే పాప నియమమని బైబిలు తెలియజేస్తుంది.

ఏలయనగా నేను చేయునది నేనెరుగను, నేను చేయ నిశ్చయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను. రోమా 7:15

నేను కోరని దానిని చేసిన యెడల, దానిని చేయునది నాయందు నివసించు పాపమే గాని ఇకను నేను కాను. రోమా 7:20

ఈ పాప నియమమును, దానికి కారణభూతమైన సాతానును ఓడించి, మానవులకు ఈ పాప నియమముపై శక్తి నిచ్చుటకే యేసుప్రభువు ఈ లోకానికి వచ్చారు. ఆయన

శరీరవాంఛలను, లోక వ్యామోహములను సాతాను కలిగించే ప్రలోభములను జయించారు.

ఎవరైనా యేసుప్రభువు దగ్గరకు వచ్చి, ఆయన బోధించిన విధానము ప్రకారం జీవిస్తే, ఆయన వలె సాతానును, పాప ప్రభావమును జయించగలుగుతారు. ఈ ప్రయత్నం ఈ ప్రయోగము కొరకు ఎవరైనా యేసుప్రభువు గారి "భక్తి యోగము"లో చేరితే – ఇది మతమార్పిడి కాదు. ఈ ప్రయత్నం నేరమేమి కాదు. వాక్యమేమంటుందో చూడండి – అపవిత్రములైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి, దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసుకొనుము. శరీర సంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజనకరమగును గాని, దైవభక్తి ఇప్పటి జీవము విషయములోను, రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజనకరమగును. 1తిమోతి 4:7,8

## 6. విదేశీ నిధులతో క్రైస్తవులు మతమార్పిడి చేస్తున్నారా?

**1.** యేసుప్రభువు మతిమార్పు గురించి చెప్పారే తప్ప, మతమార్పిడి గురించి చెప్పలేదు. "కాలము సంపూర్ణమై యున్నది. దేవుని రాజ్యము సమీపించియున్నది. మారుమనసు నొంది సువార్త నమ్ముడని చెప్పుచు, దేవుని సువార్త ప్రకటించుచు (యేసు) గలిలయకు వచ్చెను." మార్కు 1:15

**2.** మనుష్యులను తమ మతములో కలుపుకోగోరే పరిసయ్యులను ఆయన గద్దించారు. అనగా యేసు మతమార్పిడిని ప్రోత్సహించలేదు.

"అయ్యో, వేషధారులైన శాస్త్రులారా! పరిసయ్యులారా! ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును, భూమిని చుట్టివచ్చెదరు. అతడు కలిసినప్పుడు అతనిని మీకంటె రెండంతలు నరకపాత్రునిగ చేయుదురు. మత్తయి 23:15

**3.** యేసునందు విశ్వాసముంచుటకును – మతమార్పిడికిని ఏ విధమైన సంబంధము లేదు. ఒకడు క్రైస్తవుడగుట మతమార్పిడి కాదు.

**4.** ఒక హిందు హిందువు కావచ్చు. కాని ఆ హిందువు క్రైస్తవ్యములోకి మారినప్పుడే నిజమైన హిందువు కాగలడు. ఇది నా నమ్మకము! నా అనుభవము!!

**5.** ఎంతోమంది గతములో ప్రభుత్వానికీ, సమాజానికి అపనమ్మకస్తులుగా ఉన్నవారు – యేసుప్రభువును నమ్ముకొని, తమ పాత నేరమయ జీవితమును మార్చుకొని, మంచి ప్రవర్తన కలిగి జీవిస్తున్నారు. యేసుప్రభువు సందేశము ద్వారా జరుగుచున్న ఈ పరిణామమును ఎవరూ గుర్తించడము లేదు.

**6.** అన్ని కులాల వారినుండి, అన్ని అంతస్తుల వారినుండి, ప్రజలు యేసుప్రభువు దగ్గరకు వస్తున్నారు. అది గుర్తించకుండ, పేదవారిని బలవంతముగ క్రైస్తవులను చేస్తున్నారనడము విచారము. పేదవారిని మభ్యపెట్టి మతములో కలుపుకుంటున్నారనే కన్నా, గొప్పవారిని, అగ్రకులాలనుండి మారినవారిని – వారెందుకు మారారో అడిగి తెలుసుకోవచ్చును కదా?

**7.** మన దేశస్తులను మరొక దేశస్తులు – ఉద్యోగము పేరుతోనో, వ్యాపారము పేరుతోనో, చదువు పేరుతోనో వారి దేశము తీసుకొనిపోయి – వారిని మోసము చేసి, పాడుచేసి ద్రోహము చేశారని మనము వార్తాపత్రికల్లో చదివినా, టీ.వీ.ల్లో చూసినా చలించిపోతాము. కుల, మత, భాష ఎంచకుండా – మనందరి రక్తము వరద పొంగినట్లు పొంగుతుంది. అలా కాకుండా, ఆ దేశస్తులు మనవార్ని తల్లిదండ్రులవలె తోడబుట్టినవారివలె చూచారనుకోండి, మన హృదయాలు కృతజ్ఞతతో నిండిపోతాయి.

**8.** ఇప్పుడు అసలు విషయానికి వద్దాము. హిందువులను క్రైస్తవులుగు మార్చారనుకోండి. ఆ మారిన వారికి నైతికంగా, ఆధ్యాత్మికంగా, మానసికంగా మేలు జరిగిందా? కీడు జరిగిందా? అనేది చూడాలి. క్రైస్తవ ఆలయాలలో – వారికి ఏమి నేర్పిస్తున్నారు? వారిని ఎలాంటి వారుగా తయారు చేస్తున్నారో గమనించాలి. మన హిందువులను క్రైస్తవులు బాగు చేస్తున్నారా? వేద వేదాంతాలలో లేనిది నేర్పిస్తున్నారా? కక్షలు, కార్పణ్యాలు నూరిపోస్తున్నారా? శాంతి సందేశము బోధిస్తున్నారా?

మన వారిని – క్రైస్తవులు టెర్రరిస్టులుగా, ఫ్యాక్షనిస్టులుగా తయారుచేయడము లేదు గదా! మరి బాధెందుకు?

# నా ఏడ్పును - ఆనంద నవ్వ జీవితమును 2

రచన - యస్. తాయప్పన్

**దైవ పటాలన్నిటిని పగులగొట్టి పారేశాను - ఆరాధించివచ్చిన దైవముల మీద పగ :**

విగ్రహములను చూర్ణము చేసి... 2దినవృత్తాంతములు 34:7. నేను ఇంతవరకు చేసిన పూజలకు, దానధర్మములకు ఒక అర్థమే లేదా? ఎన్ని కలసదీపం, యాగంష కుటుంబ సంక్షేమ పూజలు చేశాను. అనుదినం కందశష్ఠి కవచము, మూలమంత్రం, ఓంశక్తి 108, 1008 మంత్రాలు, శివాయ మంత్రములన్నింటిని చెప్పేవాడినే.. భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన అన్ని హిందూ దేవాలయములకు భక్తితో వెళ్ళి ప్రార్థన చేసేవాడినే.. అక్కడ వున్న ప్రతియొక్క దైవమునకు ఎన్ని పాలాభిషేకం చేసియుంటాను.. పాలాభిషేకం, పన్నీరు, పంచామృతం, చందనం, విభూతి, కుంకుమ అభిషేకములెన్నెన్నో చేసియున్నాను. వీటన్నింటికిని ఎలాంటి అర్థమే లేదా? పాపము పోవాలని కన్యాకుమారి, రామేశ్వరం, హరిద్వార్, రిషికేష్, గంగ, యమునా, త్రివేణి సంగమం మొదలగు నదులన్నింటిలో పుణ్యస్నానం చేసియున్నానే! దానికంతటికిని ఎలాంటి ఫలమేలేదా? 14 సంవత్సరాలు ఇరుముడి కట్టుకొని మేల్‌మరువత్తూర్ పోయివచ్చియున్నాను. తిరుచ్చేందూరుకు 26సార్లు వెళ్ళొచ్చానే. చంఢీఘడ్‌లో సుబ్రమణ్యం దేవాలయము కట్టుటకు కారణకర్త నేనేకదా... 1500 రూపాయలు ఇచ్చి బంగారు అదిగళారుక్కు పాదపూజ చేశానే దానికంతటికి ఎలాంటి ప్రయోజనమే లేదా?

ఈ దైవాలు తలచియుంటే నా కుమారుని పరిస్థితి మార్చియుండవచ్చు కదా! ఇలాంటి పరిస్థితి రాకుండా చూసియుండవచ్చుకదా! లేక ఈ వ్యాధిని ఎదిరించే శక్తి ఈ దైవాలకు లేదా? అలలువలే చెలరేగే వేలాది ప్రశ్నలతో కార్తిక్ యొక్క జాతకమును తీసుకొని జ్యోతిష్యుల యొద్దకు చేతివ్రాత చూచువారియొద్దకు పరుగెత్తాను. కొందరు గ్రహాలు సరిలేదు. రాహుదిశలో శని, అది కూడా అష్టమ శని. ఇలాగే బాధపెట్టును. పరిహారం చెయ్యండి. దోషము పోవునసిరి. మరికొందరు శనీశ్వర భగవానునికి ఒక మండలం ప్రతిదినము నువ్వుల దీపం వెలిగించి అర్చన చెయ్యండి అనిరి. మరికొందరు నవగ్రహ పూజలు చెయ్యండనిరి. మరికొందరు గణపతి హోమము చెయ్యండి అపాయములు తొలగిపోవుననిరి. ప్రతిదినం శివునికి పాలాభిషేకం చెయ్యండని ఒక శివభక్తుడు చెప్పెను. ఆంజనేయుడికి (వడలతో చేసిన మాలయు) వెన్న కాపును చెల్లించుడని ఒక హనుమాన్ భక్తుడు చెప్పెను. ఇలా పలురకాల శోధనలు.

నా భార్య అన్ని పూజలను కన్నీటితో పరుగెత్తి పరుగెత్తి చేసెను. నవమాసాలు మోసిన తల్లిప్రేమ. ఈ పూజలలో దేనికైనా దేవుడు మనస్సు కరిగి తన కుమారుడిని బ్రతికించకుండా పోవునా అనే తల్లి పరితాపం. ఏదియు కొరత పెట్టక అన్ని పూజలను చేసెను. మరికొందరు ఇది విధి, కర్మ క్రియ, సంచితకర్మం, ఆహామ్య కర్మం, ప్రార్ధ కర్మం, ఇలాంటివి విని ఎవరివల్ల మార్చను తరం కాదు. అనుభవించే తీరాలి. మనలను సృష్టించిన ప్రభువు కూడా దీనిని మార్చలేడు అనిరి. అన్నియు విధి ప్రకారముగా, క్రియ ప్రకారముగా జరుగునంటే మరి ఎందుకు ఈ దేవుళ్ళను మనము మ్రొక్కాలి? ఈ దేవుళ్ళను పూజించడం వల్ల ప్రయోజనమేమి? మనలను మనమే ఏమార్చుకుంటున్నామా? అలాగే ఇంతకాలం జీవించామా? నాకు అన్నియు ద్వేషభరితమైనది.

జీవితమే అర్థరహితమై ఒక శూన్యమై కనబడినది. నా ఇంటిలోని అన్ని హిందూ దైవపటములన్నియు తీసి పగులగొట్టాను. శరీరమంటే కొన్ని వ్యాధులు వచ్చును. ఒక తలపోటు, ఒక జలుబు, వేడి, టైఫాయిడ్, మలేరియా ఇవి నార్మల్. కాని మెదడు బాధింపబడి, పేర్‌లైజన్‌గా మారి మేజర్ ఆపరేషన్ చేసేస్థితి జరిగితే దానిని అదుపు చేయవలసినది మనం మొక్కిన దైవముల బాధ్యత కాదా?

దానిని చేయలేదంటే ఈ దైవములు ఉన్నా ఒక్కటే, లేకపోయినా ఒక్కటే అనే ఆలోచన నాలో చెలరేగి తట్టుకోలేక పోయాను.

### 18 ఆపరేషన్లు అమెరికా డాక్టర్లకే ఒక సవాల్

మనుష్యుల సహాయము వ్యర్థము, శత్రువులను జయించుటకు నీవు మాకు సహాయము దయచేయుము కీర్తనలు 108:12.

నా కుమారుడిని చూడాలనియు, వాని కష్ట కాలమందు వానితో యుండుటకును నేను 27.9.2000న అమెరికా ప్రయాణమై పోయాను. అక్కడ ఐ.సి.యు. వార్డ్‌లలో నా కుమారుడు ఉండిన స్థితిని చూచి విలవిల లాడిపోయాను. సంపూర్తిగా ఆత్మ చైతన్యం పోగొట్టుకున్న స్థితిలో మాట్లాడలేకుండా శరీరమంతా ట్యూబ్‌లు అమర్చబడి, వాడు పడకలో చినిగిపోయిన త్రాడులా పడియుండిన ఆ ఘోరమైన దృశ్యమును చూచి నా ప్రాణమే కరిగిపోయినది. ఇలాగు కన్న కొడుకును చూసే సంకట స్థితి ఏ తల్లిదండ్రులకు రాకూడదు. మెదడు క్రింది భాగంలో ఆత్యధికంగా ఉత్పత్తి అయ్యే ద్రవమును వెలుపలికి రప్పించుటకు ఒక ట్యూబ్‌ను ఆపరేషన్ చేసి తలలోపల ఉంచియుండిరి. ఆ ట్యూబ్‌లో అడ్డ ప్రతిబంధకం ఏర్పడి ద్రవము వెలుపలికి రానందువల్ల మూడుసార్లు తలలో ఆపరేషన్ చేయవలసివచ్చినది. బయాప్సి, కల్సర్, ట్రిక్కియాస్టిమీ అను పలుకారణాల చేత 18 సార్లు వాడు ఆపరేషన్ ధియేటర్‌కు తీసుకెళ్ళబడ్డాడు. ఇలాగుండియు కార్తిక్ యొక్క పరిస్థితి రోజురోజుకు ఘోరమైనదే తప్ప బాగుపడలేదు. నా కుమారుని పరిస్థితి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అమెరికా డాక్టర్లకే ఒక సవాల్‌గా మారినది. వారు ఎంతగానో చికిత్సలు చేసియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వరకు కన్సల్‌టేషన్ చేసియు నా కుమారుని స్థితి మిగుల అపాయకరమైన స్థితికి దిగజారినది.

### మరల భయం, భక్తి – పురాతన జీవితానికి వెనక్కి మళ్ళుట :

వారు వెనుకకు తిరిగి ఇతర దేవతలను అనుసరించి పూజించుచు తమ మూర్ఖప్రవర్తనలోనేమి దేనిని విడువక యుందురు. న్యాయా. 2:19

నా కుమారుని ఆ నమ్మకములేని స్థితిని గూర్చి నేను చేయవలసినది తెలియక, నేను విరుగగొట్టిన త్రోసిపుచ్చిన దైవములనే మరల మ్రొక్కడం తప్ప వేరే మార్గము నాకు తెలియలేదు. అన్ని దైవముల యెదుట నేను తెలియక, చిన్న బిడ్డవలె తప్పుచేశాను కాగా నన్ను క్షమించి నా బిడ్డను ఎలాగైనా కాపాడండి అని ఎలుగెత్తి ఏడ్చాను. అధిక కన్నీటితో కందశష్టి కవచము చెప్పేవాడిని. ఓం శక్తి అని 108 ఓం శక్తి మంత్రములు చెప్పేవాడిని. ఫోర్ట్ ల్యాండ్‌లో ఒక నారాయణ మందిర్ ఉన్నదని విని అక్కడ వెళ్ళి కన్నీటితో ప్రార్థన చేశాను. అక్కడ మృత్యుంజయ మంత్రం అనగా ప్రాణమునిచ్చు మంత్రమును నాకు నేర్పించి దానిని 108 సార్లు పలకాలని చెప్పారు. వేదాద్రి మహర్షియొక్క సుఖముగా వర్ధిల్లు మంత్రమును ప్రోకోపకము (ప్రేరేపక, ఉత్తేజక) చేశాను. ప్రతి గురువారం సాయంత్రం అక్కడ శ్రీ రవి గారి అనే ఆయన గృహములో పుట్టపర్తి సత్యసాయిబాబా యొక్క సాయి భజన్ జరుగుచూ వచ్చెను. అక్కడనూ వెళ్ళి ఆ భజనలో పాల్గొని కన్నీటితో బాబాయొక్క అనుగ్రహం కోరి భజన చేశాను. అక్కడ షిర్డి సాయిబాబా యొక్క జీవిత చరిత్రయు, ఆయన చేసి అద్భుతములు గల పుస్తకమును ఓ మ్రొక్కుబడితో ఒక వారం లోపల భక్తితో చదివి ముగించినట్లయితే మనము వేడుకున్నది జరుగును అని చెప్పారు. ఆ పుస్తకమును నేను మూడు రోజులలోనే చదివి ముగించి, భక్తి శ్రద్ధతో, బాబా దగ్గర అనుదినము వేడుకునేవాడిని. బాబాయొక్క ఫోటోను కార్తక్ ఉండిన ఐ.సి.యు. ఉండిన వార్డులోనే తగిలించి పెట్టారు. పుట్టపర్తిలో బాబా తన చేతిగుండా రాబట్టిన విభూదిని కార్తిక్ యొక్క నుదుటి మీద అనుదినం భక్తితో పూసేవాడిని. ఉదయము నుండి రాత్రి వరకు నా పెదవులు ఏదైనా ఒక మంత్రమును ప్రకోపకము చేస్తూ ఉండేది. కాని కార్తిక్ యొక్క ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ ఘోరమైన పరిస్థితి నుంచి మిగుల ఘోరమైన పరిస్థితికి దిగజారి పోవుచుండెను.

## 14వ పేజీ తరువాయిభాగం

అని అతని ప్రక్కన కూర్చున్న స్త్రీ ఆల్బర్టును అడిగింది. వండర్‌ఫుల్ అన్నాడు డెలినోవ్. తన చేతి నొసలు తుడుచుతుంటూ ఇక వెళ్దాము పదండి అని సోఫాలో పండుకొనిన ఓ వ్యక్తి – అతనికి ఏమైనా ఇవ్వడానికి చందా పడదాము అని చందా పట్టగా వచ్చిన డబ్బును డెలిసోన్ ఆల్బర్టుకిచ్చి తర్వాత వెళ్ళి తన కుర్చీలో కూర్చుని ఆలోచించ సాగాడు. ఆల్బర్టు వాయించిన గీతము డెలిసోవ్ హృదయంలో మధురానుభూతిని కలిగించింది. ఆల్బర్టు యొక్క సంగీత నైపుణ్యం డెలినోవ్‌ను ఆవరించింది. ఆల్బర్టును ఎలాగయినా అందరిలాగా అనుకరించాలి అనుకున్నాడు. అతనిని ఇంటికి తీసుకొనిపోయి మంచి గుడ్డలు ఇచ్చి నీచ స్థితి నుండి తప్పించాలి అనుకున్నాడు.

ఆల్బర్టు దగ్గరగా వచ్చి – మీరు బాగా అలసి పోయారా? అన్నాడు. ఆల్బర్టు కొద్దిగా నవ్వి, ఇప్పుడు నాకు ఏమైనా తాగాలి అని ఉన్నది అన్నాడు. మీరు బాగా వాయిద్యాలు ఇంకా నేర్చుకొని బయట ప్రపంచంలో ప్రదర్శనలు ఇవ్వాలని అనుకొంటున్నాను అన్నాడు.

డెలినోవ్ ఒక బాటిల్ వైన్ తెచ్చాడు. ఆల్బర్టు రెండు గ్లాసులు గబగబ త్రాగి తర్వాత మంచి డ్రింకు ఇది అన్నాడు. డెలినోవ్ ప్రక్కన కూర్చుంటూ మంచి డ్రింకు ఇచ్చారు కదా మీకొరకు నేనేదైనా వాయిస్తాను అని కొంచెం డ్రింకు ఇవ్వండి అన్నాడు. డిలినోవ్ మరొక గ్లాసు డ్రింకు ఇచ్చి మీతో మొహమాటము లేకుండా మాట్లాడతాను. మీరు చాలాగొప్ప విద్వాంసులు. కాని ఇప్పుడు సరైన స్థితిలో లేరని భావిస్తున్నాను అన్నాడు. అదే సమయములో ఆ ఇంటి యజమాని లోనికి వచ్చారు. నేను మీకు కొంత సహాయం చేస్తాను. నాతో పాటు కొంతకాలం నా ఇంటిలో ఉండండి. నేను ఒంటరిగా ఉంటున్నాను అన్నాడు. ఆల్బర్టు నవ్వి ఊరుకున్నాడు.

నువ్వు ఆయనకు కృతజ్ఞుడవై యుండాలి అని ఇంటి యజమానురాలు ఆల్బర్టుతో అని – డెలినోవ్ వైపు తిరిగి అడ్డంగా తల త్రిప్పింది. సరే నేను మీతో వస్తాను కాని ముందు కొంచెంసేపు వాయించనివ్వండి అన్నాడు. తర్వాత ఆల్బర్టు లేచి తన కోటు వేసుకొని డెలినోవ్‌తో కలిసి బయటకు వచ్చారు.

డిలినోవ్ తన క్రొత్త స్నేహముతో తన గుఱ్ఱపు బగ్గీలో కూర్చున్నపుడు సారాయి వాసన గప్పున కొడుతుంది. అదేమంత సంతోషకరమైన సంగతి కాదు. తను చేస్తున్న పని అంత మంచిది కాదు అనుకున్నాడు డెలినోవ్. తనకున్న చిన్నపిల్లల మనస్తత్వం అంత మంచిది కాదు అనుకున్నాడు. అంతేకాక ఆల్బర్టు మాట్లాడే మాటలన్ని బుద్ధిలేనివే. వినదగినవి కావు. ఇతనిని నేను ఎలా మార్చగలను? అనుకున్నాడు.

అలా బండిపోతున్నది. ఆల్బర్టు నిద్రపోతూనే ఒరిగిపోయి బండిలో మూలగా జరిగి గురకపెట్టడం మొదలుపెట్టాడు. నిద్రపోతున్న ఆల్బర్టును పరిశీలనగా చూశాక అతనిమీద కొంత జాలి కలిగింది. తన మనసులో ఇంతకుముందు రేగిన మధురభావాలు పైకివచ్చాయి. ఇప్పుడు ఆల్బర్టు విషయం చెడుగా ఆలోచించసాగాడు. బండి నడుస్తుంది. బండి కిటికీలో బయట మంచుతో చల్లబడి పోయాడు. మళ్ళీ ఆల్బర్టును తీరికగా చూశాడు. ముఖము అందమైనదే. కాని చాలా బలహీనముగా ఉన్నాడు. అలా ఆల్బర్టును చూసే కొలది మరలా అతనికి ఏదైనా మేలు చెయ్యాలనిపించింది.

ఇంటికి చేరిన తర్వాత డెలినోవ్ తన గదిలోకి వెళ్ళి నిద్రపోయాడు. తెల్లవారి లేచి ఆఫీసులోనికి వెళ్ళబోతుంటే హాలులోనికి వస్తూ రాత్రి జరిగిన సంగతులన్ని తను ఆల్బర్టుని ఇంటికి తీసుకొని రావడం మంచిదా చెడ్డదా అని ఆలోచించే సమయము ఇది కాదు అనుకుంటూ భోజనశాలలో నుండి వస్తుంటే ఆల్బర్టు అక్కడ సోఫాలో మత్తుగా రాత్రి ఏవిధంగా అతనిని పండేశారో అలానే పండుకొని నిద్రపోతున్నారు. అతన్ని చూస్తే డెలినోవ్‌కి బాగుండలేదు. అక్కడ నిలుచున్న పనివానిని చూసి నీవు శ్యాంసుందర్ దగ్గరికి వెళ్ళి నాకు నాలుగయిదు రోజులు ఒక వయొలిన్ అద్దెకు వేలానికి చెప్పు అన్నాడు.

ఇతను నిద్రలేచినప్పుడు కొంచెం కాఫీ ఇచ్చి అతనికి నా లో దుస్తులు, ఇంకా ప్యాంటు చొక్కా ఇచ్చి

అతను కొంచెం శుభ్రంగా ఉండేటట్లు చూడు అని చెప్పి ఆఫీసుకు వెళ్ళాడు.

రాత్రి కొంచెం ఆలస్యంగా ఇంటికి వచ్చి ఆల్బర్టు అక్కడ లేకుండటం చూసి ఆశ్చర్యపోయాడు.

అతను అన్నం తిని వెంటనే వయొలిన్ తీసుకొని ఒక గంటలో వస్తానని చెప్పి వెళ్ళాడు కాని మళ్ళీ రాలేదు అన్నాడు పనిమనిషి.

డెలినోవ్ విసుక్కున్నాడు. నువ్వు అతన్ని ఎందుకు పోనిచ్చావు? అన్నాడు. జాకర్ ఎనిమిది సంవత్సరాల నుండి డెలినోవ్ దగ్గర పనిచేస్తున్నాడు. అతను కూడా ఒంటరివాడే. అదేమిటండి మీరు అతనికి దుస్తులు ఇమ్మన్నారు కాని అతనిని ఎక్కడికి వెళ్ళనివ్వవద్దు అని చెప్పలేదు కదా! మీరు అలా చెప్పినట్లయితే నేను పోనిచ్చే వాడిని కాదు అన్నాడు.

సరే, అతను ఇక్కడ ఏమిచేశాడు? అన్నాడు. అతను గొప్ప నటుడు అని చెప్పవచ్చు. (రష్యాలో నటుడు అంటే దొంగ అని కాని, మాటలతో మాయచేసేవాడని అంటారు.) అతను కొంచెం 'మాడియరా' త్రాగి వంట అతనితో ముచ్చట్లు ఆడాడు. నేను టీ ఇచ్చి భోజనం పెట్టాను. అతను తినలేదు కాని నన్ను తినమని బలవంతం చేశాడు. కొంచెంసేపు వయొలిన్ వాయించాడు. అలా వాయించే వారికి ఎవరయినా స్నేహితులవుతారు. అతను వాయిస్తుంటే మిగిలిన అపార్టుమెంటు వాళ్ళు కూడా వచ్చి విన్నారు.

సరే, కాని అతనికి నా గుడ్డలు ఇచ్చావా? అన్నాడు మధ్యలో డెలోవిన్.

మీ నైటీ ఇచ్చాను. అతనికి సాయం చెయ్యడం మన విధి అని నాకనిపించింది అన్నాడు జాకర్.

మీరు సంఘములో ఎంత గొప్ప కలిగి ఉన్నారని నన్ను మాటిమాటికి అడుగుతుండేవాడు.

సరే, అయిందేదో అయింది. ఇకమీదట అతనికి త్రాగటానికి ఏమి ఇవ్వవద్దు. ఇకమీదట నేను అతనితో కఠినంగా ఉంటాను అన్నాడు.

అది నిజమే ఎందుకంటే అతను బలహీనంగా ఉన్నాడు. పాత యజమాని దగ్గర ఇటువంటి గుమస్తా ఒకడు –

జాకర్‌ను మాట్లాడనీయకుండా ఆ సంగతి ఆపి, నువ్వు వెళ్ళి ఆల్బర్టు ఎక్కడున్నాడో తీసుకొనిరా అన్నాడు.

ఇప్పుడు నేను వయొలిన్ వాయిస్తాను అన్నాడు ఆల్బర్టు.

జాకర్ బాటిల్ వైను, రెండు గ్లాసులు తెచ్చి పెట్టి ప్రక్కరూంలో కూర్చుని సిగిరెట్టు ముట్టించాడు.

మనం కొంచెం మాట్లాడుకుందాము అన్నాడు డెలినోవ్. వెంటనే ఆల్బర్టు వయొలిన్ ప్రక్కన పెట్టి నవ్వుతూ కూర్చున్న వెంటనే తన చేతిలో తలవెంట్రుకలను సరిచేసు కుంటూ, రాత్రి మీ ప్రక్కన కూర్చున్న వ్యక్తిని మీరు యన్ అని పిలిచారు. అతను ఇంతకుముందు గొప్పపేరు, ప్రఖ్యాతులు కలిగిన యన్ కుమారుడా? అన్నాడు.

ఔను యన్ సొంతకుమారుడు అన్నాడు డెలినోవ్.

ఔను అతని వాలకము చూసి నేను ఇతను చాలా గొప్ప వ్యక్తి అనుకున్నాడు. అతను బాగా డ్యాన్సు చేశాడు అన్నాడు.

నువ్వు ఎవరి గురించి మాట్లాడుతున్నావు? అన్నాడు డెలినోవ్.

అదే డాన్సు చేస్తూ నా మీద పడిన అతని గురించి అన్నాడు ఆల్బర్టు. అబ్బే అతను నువ్వనుకున్నంత గొప్ప వ్యక్తి కాదు అన్నాడు.

కాని అతను మంచి వాద్యగాడేమో అన్నాడు ఆల్బర్టు. అతను వాద్యగాడే కాని శాస్త్రీయ సంగీతము తెలియదు అన్నాడు. తరువాత వాళ్ళిద్దరు గొప్ప వాయిద్యగాండ్లను గురించి, కవుల గురించి చాలాసేపు మాట్లాడుకున్నారు. ఆల్బర్టు వయొలిన్ తీసుకొని మంచి శృతులు రెండు వాయించి, వయొలిన్ ప్రక్కనపెట్టి, ఇక వాయించాలంటే అని ఓ గ్లాసునిండా మద్యము త్రాగి డెలినోవ్ బెడ్‌మీద కూర్చున్నాడు.

నీవెప్పుడైనా ప్రేమలో పడ్డావా అని డెలినోవ్ అడిగాడు. ఆల్బర్టు కొంచెంసేపు డెలినోవ్ ముఖంలోకి చూసి ఆ ప్రశ్న ఎందుకు అడిగావు అని అతని కళ్ళలోకి చూస్తూ నేను నీకు అంతా చెబుతాను అన్నాడు ఆల్బర్టు.

# యేసు ప్రేమను చూపించు సువార్తికుడు 2

**(సువా॥ యన్. జాన్‌డేవిడ్ అయ్యగారి జీవిత సాక్ష్యము, సందేశములు)**

**సేకరణ : బ్రదర్ కె. రత్నకుమార్, ఆలివ్ మినిస్ట్రీస్, చిలకలూరిపేట**

**అధ్యాయము - 1**

అయితే ఉపాధ్యాయురాలైన జాన్‌డేవిడ్ అయ్యగారి తల్లిగారు పిల్లలకు అధికముగా క్రీస్తును గూర్చి బోధించుట నచ్చని అక్కడి అధికారులు ఆమెను అధికముగా హింసించే వారు. అయినా ఓర్చుకొని క్రీస్తును గూర్చి పిల్లలకు అధికముగా తెలుపుతూ ఉండగా చివరకు ఆమె ఉద్యోగమును తీసివేసి ఆమెను ఆ మిషనులో ఉండకుండా వెలివేసినారు. మనుష్యులు ఎంత వేధించినా, హింసించినా దేవుడు మరిచిపోతాడా? యోసేపును సొంత అన్నలు వేధించి నపుడు, యోసేపును ఐగుప్తులోనికి అమ్మి వేసినపుడు దేవుడు తోడుగా ఉండలేదా? అదేవిధముగా కృపమ్మగారిని హింసించినా, వేధించినా దేవుడు వారి ద్వారా గొప్పకార్యములు చేయించడానికి వారిని బలపరచి ద్వారము తెరుస్తూనే ఉన్నాడు. ఆమె కాకినాడ నుండి రామచంద్రా పురమునకు వచ్చి అక్కడ బైబిల్ ఉమెన్‌గా చేరినది. అక్కడ ఉండి దేవుని పరిచర్య చేయుచున్నది.

ఇక జాన్‌డేవిడ్ అయ్యగారు ఉద్యోగము చేయుచున్నారు. దినములు గడిచిపోవుచున్నవి. ఒక దినమున ఆఫీసు పనిమీద వెళ్ళి, తిరిగివచ్చుచుండగా మోటారు సైకిలులో పెట్రోలు అయిపోయినది. ఆ దినములలో ఇప్పుడు ఉన్నట్లు ఎక్కడపడితే అక్కడ ఫోన్ సౌకర్యం ఉండేదికాదు. కొన్ని గృహములలో మాత్రమే ఫోన్ ఉండేది. అయితే జాన్‌డేవిడ్ అయ్యగారు ఏ గృహములో టెలిఫోన్ ఉన్నదో విచారింపగా ఒక గృహములో ఫోన్ ఉన్నది అని కనుగొన్నాడు. అయితే ఆ గృహములో ఒక సువార్త కూటము జరుగుచున్నది. తాను పనిచేయుచున్న ఆఫీసుకు ఫోన్ చేసి "మోటారు సైకిలులో పెట్రోలు అయిపోయినది. దగ్గరలో ఎక్కడా పెట్రోలు లేదు. కాబట్టి ఈ మోటారు సైకిల్‌ను తీసుకువెళ్ళడానికి ఏదైనా వాహనమును పంపించండి" అని ఫోన్‌లో మాట్లాడడానికి ఆ గృహము దగ్గర వేచియున్నాడు. అయితే అక్కడ సువార్త కూటము జరుగుచున్నది. ఇక ఇష్టము లేకపోయినా ఆ మాటలు వినవలసి వచ్చింది. ఆ సువార్త కూటములో పాస్టర్‌గారు మార్కు సువార్త 8:36వ వచనము చెప్పుచున్నాడు. ఒకడు సర్వలోకము సంపాదించి తన ప్రాణమును పోగొట్టుకొనుట వానికేమి ప్రయోజనము? అని బోధించుచున్నాడు. అయితే ఆ మాట జాన్‌డేవిడ్ అయ్యగారిని ఆలోచింప చేసినది. ఈ లోకములో ఎంత సంపాదించినా మన ఆత్మను నిర్లక్ష్యము చేసినచో అందువలన ప్రయోజనము ఏమి ఉన్నది? ఇది నేటి మానవులకు ఎంతో హెచ్చరికగా ఉన్నది. ఈ లోకములో ఉన్నవాటికొరకు తనలో ఉన్న ఆత్మను దేవునితో సహవాసము చేయడానికి శ్రద్ధవహించుట లేదు. ఆత్మను పోగొట్టుకొన్నచో మనము సంపాదించినవి ఏమి అవుతాయి? అందువలన ప్రయోజనము ఏమిటి? ఈ విషయములు జాన్‌డేవిడ్ అయ్యగారిని ఆలోచింపచేసినాయి. అక్కడనే ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించినాడు. వారి ద్వారా కొంత బలపరచబడి ముందుకు సాగుతూ ఉన్నాడు. యేసుక్రీస్తు తన సొంత రక్షకునిగా అంగీకరించిన తరువాత హృదయపూర్వకముగా తన్నుతాను దేవునికి అర్పించు కున్నాడు. చాలామంది ఇక్కడే సరిగా ఉండలేరు. దేవునికి హృదయపూర్వకముగా అర్పించుకొనుట విశ్వాసి జీవితములో ఎంతో ప్రాముఖ్యమైనది.

ఆ తరువాత హైదరాబాదుకు ఉద్యోగరీత్యా ట్రాన్స్‌ఫర్ అయినది. అయితే హృదయంలో తాను పొందిన రక్షణ ఆనందమును ఇతరులకు తెలియజేయవలెను అనే భారము అధికమగుచున్నది. ఒక ప్రక్క తల్లి ఎంతో క్లిష్ట పరిస్థితిలో ఉండి దేవుని సేవ చేయుచున్నది. అదే బాటలో కుమారుడు రావాలనే బలమైన భారము జాన్‌డేవిడ్ అయ్యగారి హృదయములో రోజురోజునకు అధికమగు చున్నది. అయితే ఒక ప్రక్క ఇది జరుగుచున్నది. అయితే జాన్‌డేవిడ్ అయ్యగారు దేవునిని గుర్తించటానికి కారణం ఎవరు? అంటే ఈ భూమిమీద ఉన్న తల్లి ప్రార్థనయే. జాన్ డేవిడ్ అయ్యగారు తల్లిని మరచిపోయి ఉండవచ్చును గాని ఆ తల్లి కృపమ్మగారు తన కుమారుని మార్పు కొరకు కన్నీటితో ప్రార్థిస్తుండేది. అందుకే యేసు - అమ్మలారా! నా కొరకు ఏడ్వవద్దు, మీకోసం, మీ పిల్లల కోసం ఏడ్వండి

అని చెప్పినాడు. పిల్లలకోసం కన్నీరు కార్చకుండా వారి జీవితములో సంతోషకరమైన పంటను కోయగలమా? లేదు లేదు ఇది ఎప్పటికి అసాధ్యము. అందుకే తల్లిగారైన కృపమ్మగారి కన్నీటి ప్రార్ధన వలన కుమారుడు దేవునిని గుర్తించి దేవుని సేవ చేయవలెననే బలమైన కోరిక వలన దినదిను ఆ భారము అధికమవుచున్నందున ఆ భారమును తట్టుకొనలేక తన ఉద్యోగమునకు రాజీనామా చేసినారు.

తాను పొందిన రక్షణను ఇతరులు కూడా అనుభవించవలెనని తపనతో తిరిగి తల్లి దగ్గరకు అనగా రామచంద్రాపురమునకు వచ్చినారు. అక్కడ కొంతకాలం వ్యక్తిగత ప్రార్ధనలో గడిపి ఆత్మీయముగా బలపడి సువార్త చెప్పుట ప్రారంభించినారు. అయితే ఆదిలోనే జాన్‌డేవిడ్ ఆటంకములు ఎదురైనాయి. సొంతప్రజలు ఆ సువార్తను అంగీకరించలేదు. అంతేకాకుండా కుటుంబ పోషణ చాలా కష్టముగా ఉండేది. తల్లికి ఏవిధమైన సహాయ సహకారము అందించేవారు కాదు. ఇక ఆ తల్లి కష్టం చూడలేక తాను ఏవిధముగా తల్లిని పోషించలేక అక్కడినుండి పారిపోయి నారు.

**రామచంద్రాపురం నుండి చీరాలకు పారిపోవుట**

తన తల్లి బాధను చూడలేక తన తల్లికి ఏవిధముగా సహాయము చేయలేక రామచంద్రాపురం చీరాలకు పారిపోయినాడు. ఇక్కడ ఒక విషయము ప్రత్యేకముగా చెప్పవలెను. తన తల్లిని పోషించలేకపోవుచున్నా ననే బాధ జాన్‌డేవిడ్ అయ్యగారి హృదయములో వేదనతో నిండిపోయినది. ఆ తల్లి ఎంతగా కష్టపడినదో అవి అన్నియు తలచుకుంటూ గడిపిన దినములు ఎన్నో ఉన్నాయి. అందుకే దేవుడు ఆకార్యమును నేడు మరొకరకముగా చేయిస్తున్నాడు. ఆ బాధను మరొక విధానములో దేవుడు జాన్‌డేవిడ్ అయ్యగారిని వాడుకొని తన బాధను ఆశీర్వాదకరముగా చేసినాడు.

అది ఏమిటంటే ఎంతోమంది కుమారులు తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యము చేస్తున్నారు. వారు తమ తల్లులను బాధపెట్టుచూ కనీస అవసరతలు కూడా తీర్చలేక పోవుచున్నారు. అందుకే వృద్ధాప్యములో ఉన్న తల్లులను ఆదరించి వారికొరకు ఆశ్రమములు (ఓల్డేజ్ హోమ్స్) ఏర్పాటు చేసి వారిని అనేక విధాలుగా పోషించుచూ, ఉచితముగా వైద్యము అందించుచూ ఎంతోమంది వృద్ధ తల్లులను బ్రతికిస్తున్నారు. ఈ భారము ఎక్కడనుండి వచ్చినది? తన తల్లిని సరిగా చూడలేదు ఆ బాధను నేడు దేవుడు అనేకులను బ్రతికించడానికి దేవుడు చేసినాడు.

ఇక చీరాల చేరుకున్న జాన్‌డేవిడ్ అయ్యగారు ఎంతో కష్టపడి రేకుబూరతో సువార్తసేవ చేయుట ప్రారంభించినారు. ఆ దినములలో వాహనములు ఏమియు లేవు. ఎంత దూరమైనా నడవవలసినదే. చీరాల, స్టువర్టు పురం, బాపట్ల, నరసాయపాలెం, వేటపాలెం, ఇంకా చుట్టు ప్రక్కల ఉన్న గ్రామములలో నడిచి సేవచేసినాడు. ఒకచోట నివాసమనేది ఉండేది కాదు. మరొక విచిత్రమైన లేక బాధాకరమైన విషయమేమిటంటే ఒక జత బట్టలతో వచ్చినారు. పగలు అంతా సేవ చేసినారు, రాత్రి వాటిని కాలువలో ఉతికి ఆరేసుకొని మరలా ఉదయం వాటిని ధరించి నడిచివెళ్ళి సువార్త సేవ చేసినారు. గమనించినారా! ఆ రోజులలో జాన్‌డేవిడ్ అయ్యగారికి సరియైన వస్త్రములు లేవు. ఇది ఒక బాధ అయితే దేవుడు నేటి దినమున ప్రతి సంవత్సరము సుమారు ఎనభై లక్షల విలువ కలిగిన బట్టలను ఉచితముగా ఇస్తున్నారు. దేవుని కార్యములు ఎంత ఆశ్చర్యముగా కనిపిస్తాయో గదా! ప్రతిబాధను దేవుడు మేలుకొరకు మార్చుతాడు అని వాక్యము చెప్పుచున్నది. రోమా 8:28లో "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడినవారికి మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగు చున్నది" అని ఉన్నది. మన జీవితములో ఎదురయ్యే బాధలు, క్లిష్టసమస్యలు అడుగడుగునా మేలు కలగడానికి దేవుడు వాటిని మారుస్తాడు. ఆ రోజులలో సమయానికి సరియైన భోజనము ఉండేది కాదు. కొన్ని పండ్లను కాల్చుకొని తినేవారు. ఎంతో ఆకలితో ఉండేవారు అయినా సువార్త సేవ చేయుటలో వెనుకంజ వేసినవారు కారు. ఆకలి వేసిన సమయంలో ఏదో ఒక రీతిగా ఆకలి తీర్చుకునేవారు. దేవుడు ఆ బాధను కూడా ఎన్నో వేలమందికి ఆశీర్వాద కారణం అయినది. నేడు ఎన్నో వేలమందికి, వందల గ్రామములలో పేదలకు ఉచితముగా ఎందుకు భోజనము పెట్టుచున్నారు? అంటే అది ఆ రోజులలో అయ్యగారి ఆకలి వలన కలిగిన బాధ నేడు వేలమంది ఆకలి తీర్చడానికి ప్రధాన కారణం అయినది. అవును, యేసు – బాధలను మేలుకరముగా మార్చువాడు.

## 19వ పేజి తరువాయిభాగం

ముచ్చటలు (1తిమోతి 4:7) ఇతరుల పై చాడీలు, చెడ్డమాటలు పలుకుతారు.

ప్రభువా, నా నోరు నీ స్తుతిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము (కీర్త 51:15)

"గుణవతి" తన ఇంటివారి నడతలను జాగ్రత్తగా కనిపెట్టి వారిని సరిదిద్దుకుంటుంది. (27వ) తన కుమారులు సత్ప్రవర్తన కలిగి దేవునికి మహిమకరంగా ఉండడం ఆమెకు ముఖ్యం. అందుకే వారి నడత కనిపెట్టి వారిని చక్కజేస్తుంది. కాబట్టి సత్ప్రవర్తన కలిగిన ఆమె కుమారులు ఆమెను ధన్యురాలని అంటారు.

తమ సత్ప్రవర్తనను కనిపెట్టి యుండుట కేవలం వివేకుల జ్ఞానమునకు లక్షణము (సామె 14:8)

"గుణవతి" దేవుని యందు భయభక్తులు కలిగిన స్త్రీ గనుకనే ఇన్ని గొప్ప గుణాలు కలిగివుంది. ఇలాటి గొప్ప గుణాలు అలవర్చుకొని "గుణవతి"గా ఉండాలంటే దేవునియందు భయభక్తులే ముఖ్యకారణం.

అందం మోసకరం, సౌందర్యమూ వ్యర్థమే.

యెహోవా యందు భయభక్తుల కలిగిన స్త్రీ కొనియాడబడుతుంది.

చేసిన పనినిబట్టే అలాంటి ప్రతిఫలం దొరుకుతుంది.

గవునుల యొద్ద ఆమె పనులే ఆమెను కొనియాడును (30వ)

గుణవతులుగా, అమూల్యమైన ముత్యములుగా ఉండాలంటే దేవునియందు భయభక్తులు కలిగి వుండడమే ప్రాముఖ్యం! కాని మనలో చాలామంది అందానికి, ధనానికి, హోదాలకు, గొప్పతనాలకు ప్రాముఖ్యత నిచ్చి మంచిపేరు పోగొట్టుకుంటున్నారు. అందుకే "గుణవతియైన భార్య దొరకడం అరుదై" పోయింది. ముత్యములకంటె అమూల్యమైన గుణవతులుగ ఉండడానికి దేవునియందు భయభక్తులతో వాక్యంలోని వనితల వలె ముందుకు సాగిపోవడం అవసరం.

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | - 40రూ. |
| 2. | జవ్వత్వనేహు | - 30రూ. |
| 3. | ఆసెనతు | - 65రూ. |
| 4. | అపోస్తలుడు | - 60రూ. |
| 5. | బర్నబా | - 30రూ. |
| 6. | తిమోతి | - 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | - 80రూ. |
| 8. | గుంట నుండి మింటికి | - 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | - 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | - 65రూ. |
| 11. | తోటలో పనివాడు | - 20రూ. |
| 12. | గోత్రకర్త | - 50రూ. |
| 13. | నా కుటుంబము | - 25రూ. |
| 14. | నా దూత | - 50రూ. |
| 15. | నా కుమారి | - 60రూ. |
| 16. | నా స్నేహితుడు | - 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్ధ ప్రవక్త | - 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | - 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | - 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | - 65రూ. |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | - 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | - 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | - 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | - 75రూ. |
| 25. | జీవనమంతయు | - 40రూ. |
| 26. | లియో టాల్‌స్టాయ్ | - 65రూ. |

+ + +

**27. విశ్వాసము - విజయము**

**కొడవటికంటి రచనలు మొత్తం ఇప్పటికి ఇరవై ఏడు.**

# సువార్తలలోని యేసు కథ



సొదొమ గొమొఱ్ఱాలలో నివశించిన లోతును ఆ దేవదూతలు తమ చేతులు చాపి లోతును ఇంటిలోపలికి తమ యొద్దకు తీసుకొని తలుపువేసిరి. తర్వాత ఆ ఊరి ప్రజలు ఆ తలుపును కనుగొనలేక పోయారు.

బుద్ధిలేని కన్యలు తరువాత తలుపు వద్దకు వచ్చి అయ్యా! అయ్యా! మాకు తలుపుతీయుడని బ్రతిమలాడారు. నేను మిమ్మును నెరుగనని జవాబు వచ్చింది.

యేసుప్రభువు మత్తయి సువార్త 7వ వచనములో ఆ దినమందు అనేకులు (ఒకప్పుడు ప్రభువు సేవలో ఉన్నవారు) నన్ను చూచి – ప్రభువా! ప్రభువా! మేము నీ నామము ప్రసంగాలు చెయ్యలేదా? నీ నామమున దెయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేక అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. నేను మిమ్మును ఎన్నడు ఎరుగనని, అక్రమము చేయువారలారా! నా యొద్దనుండి పొండని చెప్పుదును అన్నాడు.

ఒకప్పుడు మన దీపములు వెలిగినవే! అవి ఆరిపోకుండా చూసుకోవలసిన బాధ్యత సమయముండగానే తలుపు వేయకముందే మనం సరిచేసుకోవలసి ఉంది.

ఆ దినమైనను గడియైనను మీకు తెలియదు గనుక మెళకువగా ఉండండి" అని చెప్పాడు.

యేసు తన శిష్యులతో బేతనియలోనే ఉన్నాడు. యేసు – ఇంట్లో ఉన్నందున మార్త, సీమోను చాలా సంతోషంగా ఉన్నారు. మరియ మాత్రం ఎవరితో ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉంటుంది. ఆమె ఎందుకు విచారముగా ఉంటుందో ఎవరికి అర్థం కావడంలేదు.

మధ్యాహ్నం భోజనాలు అయిపోయిన తర్వాత ప్రభువు సీమోను ఇంటిలో కూర్చున్నాడు.

పరలోక రాజ్యము ఒక మనుష్యుడు దేశాంతరము వెళ్తూ తన దాసులకు తన ఆస్తిని అప్పగించాడు అని ప్రారంభించాడు.

ఇక్కడ యేసుప్రభువు భూమిమీద తన పరిచర్యను ముగించి తన దాసులకు ఈ లోకములో తన సేవ చెయ్యడానికి బాధ్యతలు అప్పగిస్తూ తాను తిరిగి వచ్చినప్పుడు వారి వద్ద వారికి అప్పగించిన బాధ్యతల విషయం లెక్క అడిగే విషయం ఉపమాన రీతిగా చెప్పాడు.

ఒక రాజు దేశాంతరము వెళ్తూ తన ఆస్థిని అప్పగించుటకు మూడు తరగతుల మనుష్యులను ఏర్పాటు చేసుకున్నాడు. వారి సామర్థ్యము ఆయనకు తెలుసు కనుక ఒకనికి అయిదు తలాంతులు – (ఒక తలాంతు ఇప్పటి లెక్కలో లక్షల మొత్తంలో ఉండవచ్చు) ఒకనికి రెండు తలాంతులు మరియొకనికి ఒక్క తలాంతు అప్పగించి దేశాంతరము వెళ్ళాడు.

దేవుడు ఈలోకములో ఉన్న ప్రతి వ్యక్తిని మంచివానిగా, ఆరోగ్యవంతునిగా జన్మింపజేశాడు. అయితే వారి తల్లిదండ్రుల వలన కాని, తన పరిసరాల వలన కాని తాను దేవునికి భయపడి జీవించే విషయంలో కాని సామర్థ్యాన్ని పెంచుకుంటాడు. ఒకవేళ తనకు సామర్థ్యము తక్కువైతే దేవుని సహాయం పొందవచ్చు. దేవునిలో నడిచే ప్రతి ఒక్కరికి వారి యదార్థతను బట్టి కృప కలిగిన దేవుడు సామర్థ్యము పెంచుతుంటాడు.

కనుక మనకు దేవుడు ఇతరుల కంటే తక్కువ బాధ్యతలు అప్పగిస్తే దేవుని మీద నెపము పెట్టరాదు.

అయిదు తలాంతులు తీసుకొనినవాడు అతని బాధ్యతను తన యజమానుని మీద తన ప్రేమతో ఎంతో కష్టపడి పనిచేశాడు. వ్యాపారం చేశాడు. వ్యాపారంలో ఎన్నో కష్టాలు సహించాడు. అవమానాలు సహించాడు. ఇదంతా అతను తన యజమానిని ప్రేమించడం ద్వారా మాత్రమే చేయగలిగాడు. మరి అయిదు తలాంతులు సంపాదించాడు.

అదే విధంగా రెండు తలాంతులు తీసుకొనినవాడు కూడా తన సామర్థ్యము ప్రకారం వ్యాపారం చేశాడు. మరి రెండు తలాంతులను సంపాదించాడు.

అయితే ఒక్క తలాంతు తీసుకొనినవాడు తన ఇంటికి వెళ్ళి ఆ డబ్బు మూటగట్టి నేలలో గుంటతీసి దానిని అందులో దాచిపెట్టాడు. ఇక హాయిగా నిద్రపోయాడు.

దేశాంతరము వెళ్ళిన వారి యజమాని చాలాకాలమైన తర్వాత తిరిగివచ్చి తన దాసులను పిలిచి వారి లెక్క అడిగాడు.

మొదటి దాసుడు పది తలాంతులు తీసుకొని యజమాని వద్ద నిలిచి 'అయ్యా! నీవు నాకు అయిదు తలాంతులు అప్పగించితివే అవియు కాక నేనును మరి అయిదు తలాంతులు సంపాదించితిని' అన్నాడు.

అప్పుడతని యజమాని 'భళా! నమ్మకమైన మంచి దాసుడా! నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలుపొందుము' అని అతనితో చెప్పాడు.

తరువాత రెండు తలాంతులు తీసుకొనినవాడు వచ్చి 'అయ్యా! నీవు నాకు రెండు తలాంతులు ఇచ్చితివే అవియు గాక మరి రెండు తలాంతులు సంపాదించితిని' అని చెప్పెను.

అతని యజమానుడు భళా! నమ్మకమైన మంచి దాసుడా! నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి. నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను. నీ యజమానుని సంతోషములో పాలుపొందుము' అన్నాడు.

తర్వాత ఒక్క తలాంతు తీసుకొనినవాడు వచ్చి 'అయ్యా! నీవు విత్తనిచోట పంట కోయువాడవును, చల్లని చోట పంట కూర్చుకొనువాడవు నైన కఠినుడవని నేనెరుగుదును గనుక నేను భయపడి వెళ్ళి నీ తలాంతును భూమిలో దాచిపెట్టితిని. ఇదిగో నీది నీవు తీసుకొనుమ'ని చెప్పెను.

ఇక్కడ మొదటివాడు అయిదు తలాంతులు సంపాదించినందుకు రెండవవాడు రెండు తలాంతులు సంపాదించినందుకు యజమాని వారిద్దరికి ఒకే ఒక మాట చెప్పాడు. వారిద్దరు నమ్మకమైనవారు అని అన్నాడు. యజమాని యొక్క సంతోషములో పాలుపొందుతారు అన్నాడు.

యజమానికి అయిదు తలాంతులైనా రెండు తలాంతులైనా ఆయన దృష్టిలో కొంచెమే. ఇప్పుడు వారి నమ్మకమునకు బహుమానంగా తన సంతోషాన్ని సమానంగా పంచి ఇచ్చి, వారిద్దరికి అనేకమైన వాటిమీద అధికారము అనుగ్రహించాడు.

ఒకవేళ ఒక్క తలాంతు తీసుకొనినవాడు ఆ ఒక్క తలాంతుతో కష్టపడి పనిచేస్తే మరియొక తలాంతు సంపాదించి యుండినప్పుడు అతనికి కూడా ఆ అయిదు తలాంతులకు మరి అయిదు తలాంతులు సంపాదించిన వానికి లభించిన దీవెన ఇచ్చి ఉండేవాడు. కాని ఒక్క తలాంతు తీసుకొనిన వాడు దేవుడు వారికొరకు సిద్ధపరచిన శ్రేష్టమైన సంతోషము మీద దృష్టి నుంచలేదు.

కనుక యజమానుడు వానిని చూచి 'సోమరివైన చెడ్డదాసుడా!' అన్నాడు. సోమరితనము ఈ లోకములో అన్ని దుర్ వ్యసనాలకు మూలము అని యజమానికి తెలుసు. సోమరివాళ్ళు మంచిపనులు చెయ్యలేరు. కనుక 'సోమరివైన చెడ్డదాసుడా!' అన్నాడు. 'నేను విత్తనిచోట కోయువాడను, చల్లనిచోట పంటకూర్చుకొనువాడనని నీవు ఎరుగుదువా? అట్లయితే నీవు నా సొమ్మును సాహుకారుల యొద్ద ఉంచవలసి యుండెను. నేను వచ్చి వడ్డీతో కూడా నా సొమ్మును తీసుకొనియుందును' అని చెప్పి 'ఆ తలాంతును వానియొద్ద నుండి తీసివేసి పది తలాంతులు గలవానికి ఇయ్యుడి. కలిగిన ప్రతివానికి ఇవ్వబడును. అతనికి సమృద్ధి కలుగును. లేనివాని యొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడును' అన్నాడు.

సోమరితనము వీడి పనిచేసే సేవకులకు ప్రభువు ఎల్లప్పుడు సమృద్ధి ఇస్తాడు. ఈ లోకములో దేవుని దృష్టిలో యదార్థమైన సేవచేసే వారందరు సమృద్ధి కలిగి ఉంటారు. సమృద్ధి అంటే ఆస్తి కాదు గాని ఏ విషయంలోను లేమిలో ఉండరని – ఏదినమైనా దినదినము వారికి ఆహారము, ఆరోగ్యము ఇవ్వబడుతుంది.

మరియు 'పనికిమాలిన ఆ దాసుని వెలుపల చీకటిలోకి త్రోసి వేయుడి అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండును' అని చెప్పాడు.

# North East West South వార్తలు

## పాకిస్తాన్ లో క్రైస్తవులపై దాడులు

**పాకిస్తాన్ :** లహూర్ లోని జోసఫ్ కాలని అనె క్రైస్తవ ప్రాంతంపై గత కొన్ని వారాలుగా ఎడతెరిపి లేకుండా దాడులు జరుగుతున్నాయి. మత తీవ్రవాద ఛాందస ఇస్లాం ప్రజలు సవాక్ మసి (26) అనె యువకుడు “ మత దూషణ ” చేసాడన్న నెపంతో ఈ దాడులకు తెగబడ్డారు.

సుమారు 3000 మంది ఇస్లాం ఛాందసులు ఈ దాడికి తెగబడ్డారు. భాదితులను అక్కున చేర్చుకొని వారికి సహాయపడిన పాస్టర్లపై కూడా దాడిచేశారు. భాదితులంతా దినసరి కూలీలే.

ఈ మత ఛాందసులు జోసఫ్ కాలనీలోని ప్రతి ఇంటిని నేలమట్టం చేసి తగులబెట్టారు. సుమారు 400 కుటుంబాలు నిరాశ్రయులైనారు.

ఈ విషయం పై కథనాలను అత్యధిక వార్తా సాధనాలు ప్రసారం చేయకపోవడం ఎప్పటినుండో మీడియా క్రైస్తవుల యెడల అవలంభిస్తున్న పక్షపాతానికి నిదర్శనం.

## ఛత్తీస్ఘడ్ లో పాస్టర్లపై దాడి , అరెస్ట్

**మార్చి 3, ఛత్తీస్ఘడ్ :** ఛత్తీస్ఘడ్లోని క్రైస్తవులు తాము స్వేచ్ఛగా ఆరాధించుకొనుటకు తగిన రక్షణ కావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హిందూ మత మౌఢ్యులు ఓ క్రైస్తవ కూడికపై దాడిచేసిన సంఘటన దీనికి కారణమని తెలియవచ్చింది.

వివరాలు పరిశీలిస్తే బలరాంపూర్ జిల్లా ఆరా గ్రామ పరిసరాలలో ఓ క్రైస్తవ కూడిక జరిగే సమయంలో బలవంతపు మతమార్పిడి చేస్తున్నారనే నెపంతో వీరిపై దాడి చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రైస్తవ పాస్టర్లను అరెస్ట్ చేసిన పోలీసులు బెయిల్పై విడుదల చేశారు.

పాస్టర్లపై దాడి చేసిన వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఓ విశేషం.

## కర్ణాటకలో క్రైస్తవులపై ఆగని దాడులు

**మార్చి 10, కర్ణాటక :** కర్ణాటకలోని ఉడిపి జిల్లాలోని మోడుబెల్లె గ్రామంలోని ఓ క్రైస్తవ ప్రార్థనా మందిరంపై భజరంగ్దళ్ కార్యకర్తలు దాడిచేశారు. ఈ దాడిలో ఏడుమంది గాయపడ్డారు.

దాడిచేసిన భజరంగ్దళ్ కార్యకర్తలలో 19 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటనా స్థలాన్ని ఇజిపి ప్రతాపరెడ్డి సందర్శించారు. ఉడిపి ప్రాంతంలో క్రైస్తవులపై దాడులు సర్వసాధారణమైనాయి.

– ది ఇండియన్ ఎక్స్ప్రెస్ ( ఇ – పేపర్ )